సాక్షి 24|7
జగిత్యాల
ఆదివారం 7-1-2018



- వివరాలు 7,8,9,10లో

(Dwaraka) https://t.me/telugudailynews

నెలాఖరులోగా
ఇంటింటికీ తాగునీరు

మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావు



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, వేదికపై ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ తదితరులు

- సాక్షి ప్రతినిధి, కరీంనగర్/అల్గునూర్

- వివరాలు 3లో

కోటిలింగాలకు పూర్వవైభవం




బోటులో విహరిస్తున్న మంత్రి, చీఫ్‌విప్ తదితరులు

కోటిలింగాలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. జిల్లాలోని వెల్గటూర్ మండలం కోటిలింగాలలో బోటింగ్‌ను శనివారం ప్రారంభించి మాట్లాడారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వేములవాడ, కొండగట్టు, ధర్మపురిలను సర్క్యూట్‌గా కలుపుతూ అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, కలెక్టర్ శరత్ పాల్గొన్నారు. - సాక్షి, జగిత్యాల

- వివరాలు 4లో

- పర్యాటకాభివృద్ధికి నిధులు
- బోటింగ్ ప్రారంభించిన మంత్రి ఈటల రాజేందర్
- హాజరైన చీఫ్‌విప్, ఐడీసీ చైర్మన్


డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి
M.D.,(Psychiatry) D.P.M.
డైరెక్టర్ - శాంతివన్

ఇండ్లాస్ శాంతివన్
మానసిక వ్యాధులు, మద్యపానం మరియు
డ్రగ్ డి అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్
వికాస్ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్, నున్న, విజయవాడ.


డా॥ విశాల్ ఇండ్ల
M.D.,DNB(Psychiatry)
డైరెక్టర్ - శాంతివన్



- అన్ని రకాల మానసిక వ్యాధులు, ఆల్కహాల్, డ్రగ్ అడిక్షన్ చికిత్సకు అతి పెద్ద రెసిడెన్షియల్ మానసిక వైద్యశాల "ఇండ్లాస్ శాంతివన్"
- 3 ఎకరాల విశాలప్రాంగణంలో ప్రకృతిఒడిలో పచ్చనిచెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో 120 పడకల ఆధునిక మానసికవైద్యశాల
- మద్యపానం మాన్పించుటకు, ఫ్యామిలీ, గ్రూప్, వ్యక్తిగత కౌన్సిలింగ్ మరియు ఆధునిక మందులతో ప్రత్యేక చికిత్స
- దీర్ఘకాలిక, మొండి మానసిక వ్యాధులకు.. RTMS, MBT, బయోఫీడ్‌బ్యాక్ లాంటి ఆధునిక పరికరాలతో, సైకియాట్రిస్టులు, కౌన్సిలర్స్ క్లినికల్ సైకాలజిస్టులు, యోగా శిక్షకుల ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స
- కుటుంబ సభ్యులు తోడు ఉండే అవసరం లేకుండా, స్త్రీ పురుషులకు వేర్వేరు గదులు, మంచి ఆహారం, మందులు, నిరంతరం వైద్యుల పర్యవేక్షణ మరియు కౌన్సిలింగ్
- పేషంట్స్ మానసిక ఉల్లాసానికి లైబ్రరీ, జిమ్, ధ్యాన మందిరం, మంచి సినిమాల ప్రదర్శన కొరకు ఓపెన్ ఎయిర్ థియేటర్
- మానసిక వైద్యరంగంలో 40 సంవత్సరాల అనుభవం కలిగిన సైకియాట్రిస్ట్‌లు డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డా॥ విశాల్ ఇండ్ల గార్ల ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వైద్యసేవలు అందరికీ అందుబాటులో మొదటిసారిగా "ఇండ్లాస్ శాంతివన్"లోనే లభ్యం
- మొదటిసారి వచ్చునపుడు విజయవాడ సూర్యారావు పేట, దేవి ఆయిల్ మిల్ రోడ్‌లోని మా విమ్ హాన్స్ హాస్పిటల్‌కు ఫోన్ చేసి రావలయును. (0866-2442174 మరియు 2432040)

Cell: 9966 55 8612, 9550 145 111, PH: 0866 - 243 2040

A Unit of VIMHANS and icgc Vijayawada & Mumbai



PH: 8977 336688
TollFree No: 1800-108-5566
WhatsApp No: 9247002593
www.starayurveda.com / www.starhomeopathy.com

An ISO 9001:2008 Certified Clinic ®
స్టార్
హోమియోపతి & ఆయుర్వేద

సికింద్రాబాద్, కొత్తపేట, కూకట్‌పల్లి, గచ్చిబౌలి, హన్మకొండ, విజయవాడ, వైజాగ్, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, కర్నూల్, నెల్లూర్, కర్నాటక.

IUI
IVF
ICSI
IMSI

అద్భుతాలు ఎన్నో.. అంధకారాన్ని.. ఛేదిస్తూ..
ఫర్టీ9™
హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రం
PH: 92468 00044

- అసిస్టెట్ హ్యాచింగ్, థైరాయిడ్, పి.సి.ఓ.డి.,
- ట్యూబల్ బ్లాక్స్, ఎంబ్రియో & సెమెన్ ఫ్రీజింగ్,
- గైనకాలజీ ప్రాబ్లమ్స్, లాప్రోస్కోపిక్ సర్జరీ,
- పురుషుల సంతానలేమి, ఆలిగోస్పెర్మియా...

సికింద్రాబాద్ । కూకట్‌పల్లి । మదాపూర్ । సంతోష్‌నగర్ । వరంగల్



రాణా మెట్లెక్కిన వృద్ధుడు

- కొడుకు పోషించడం లేదని ఫిర్యాదు



రాణాలో వృద్ధుడు

జగిత్యాలక్రైం: పంచి ఇచ్చిన ఆస్తులు అమ్ముకున్న కొడుకులు పోషించడం లేదని కల్లెడ గ్రామానికి చెందిన వృద్ధుడు శనివారం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేరాడు. కల్లెడకు చెందిన గొల్ల వీరయ్య, చిన్నమ్మలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. కుమార్తెతోపాటు కుమారులిద్దరి వివాహమైంది. కొడుకులు వేర్వేరుగా స్థిరపడ్డారు. వీరయ్య పేరిట ఉన్న భూమిని ఇద్దరు కుమారులకు పంచి ఇచ్చారు. వీరయ్యకు మరో 27 గుంటల భూమి మాత్రమే ఉంది. ఏడాదిన్నరగా పెద్దకుమారుడు తిరుపతి పోషణ నిమిత్తం ఇచ్చే డబ్బులు ఇవ్వడం లేదని, చిన్నకుమారుడు వీరమల్లు మాత్రమే ఇస్తున్నాడని తమకు న్యాయం చేయాలని వీరయ్య రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్‌కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన ఎస్సై ఆదివారం ఇద్దరు కుమారులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పోషించేలా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



ఆకుపచ్చని అందం

కోరుట్లటౌన్: భూమికి పచ్చని రంగు వేసినట్టు కోరుట్ల-పెద్దాపూర్ గ్రామాల మధ్య పచ్చని పంటలు కనువిందు చేస్తున్నాయి. పసుపు, మొక్కజొన్న పంటలతో ఆ ప్రాంతం ఆకుపచ్చనికళను సొంతం చేసుకుంది. వాటి మధ్యలో ఓ మోడువారిన చెట్టు చిగురిస్తుంది. ఈ దృశ్యం అటు వైపుగా వెళ్లేవారిని విపరీతంగా ఆకర్షిస్తుంది.

వరి వైపు..రైతు చూపు

- జిల్లాల్లో పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- మద్దతు ధర, మార్కెట్ సౌకర్యం
- శ్రమ తక్కువ..దిగుబడి ఎక్కువ
- ఎస్సారెస్పీ నీటి విడుదలతో రైతులు బిజీ



నాట్లు వేస్తున్న మహిళలు

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లా రైతులు వరి పంట సాగుచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎస్సారెస్పీ నీరు వస్తుండడంతోపాటు వ్యవసాయబావులు, బోరుబావుల్లో పుష్కలంగా నీరు ఉండడమే ప్రధాన కారణం. జిల్లాలోని ఏ గ్రామంలో చూసిన ట్రాక్టర్లతో దున్నకాలు, నాటేయడం పనులే కనిపిస్తున్నాయి. నాటు వేసేందుకు కూలీల రేట్లు పెరగడంతో ఇతర గ్రామాల నుంచి జీపులు, ఆటోలలో తీసుకొస్తున్నారు.

లక్ష ఎకరాల్లో వరి

జిల్లాలో రబీ సీజన్‌లో అన్ని పంటల సాగు విస్తీర్ణం 1.44లక్షల ఎకరాలు ఉండగా ఒక్క వరి లక్ష ఎకరాలకు పైగా సాగు అవుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. జిల్లాలోని కొడిమ్యాల, కథలాపూర్ మండలాలను మినహాయిస్తే దాదాపు 16 మండలాల్లో ఎస్సారెస్పీ నీరుతోనే పంటలు సాగవుతాయి. ఎస్సారెస్పీ నుంచి 8 తడులు ఇస్తుండడం, వ్యవసాయబావులు, బోరుబావులు ఉన్న రైతులు 24 గంటల కరెంట్‌ను వాడుకునే అవకాశం ఉండడంతో వరి సాగుకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని మండలాల్లో వరినాట్లు వేయగా, మరికొన్ని మండలాల్లో నారుమడులతోపాటు ప్రధాన పొలం సిద్ధం చేస్తున్నారు. దీనికితోడు జిల్లా వాతావరణం వరిపంటకు అనుకూలంగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు 30–32 డిగ్రీల సెంటిగ్రేడ్‌లో ఉండడంతో దిగుబడులు ఎక్కువగా వస్తాయి. రబీలో అన్ని యజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు 30–35 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది.


కూలీలతోపాటు ట్రాక్టర్‌లకు గిరాకీ

ఎస్సారెస్పీ నీరు వస్తుండడంతో రైతులందరూ పొలాలను సిద్ధం చేస్తున్నారు. దీంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. యువ మహిళలకు పొలం పనులు రాకపోవడంతో పాతతరం వారే ఈ పనులకు వస్తున్నారు. కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో ముందస్తుగా అడ్వాన్సులు ఇస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ.250 నుంచి రూ.300 వరకు ఇస్తుండగా, మగవారికి రూ.500 వరకు చెల్లిస్తున్నారు. కేజీవీల్స్ ట్రాక్టర్లకు సైతం డిమాండ్ పెరిగింది. ప్రతి గ్రామంలో 10–15 ట్రాక్టర్లు ఉన్నప్పటికీ రైతులందరూ ఒకేసారి ట్రాక్టర్‌ల కోసం ఎగబడడంతో పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయి. డిమాండ్‌ను బట్టి గంటకు రూ.వెయ్యి నుంచి రూ.2వేల వరకు చార్జీలు వసూలు చేస్తున్నారు.

గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు

వరిధాన్యం విక్రయాలనికి ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం కూడా సాగు పెరగడానికి మరో కారణం. మద్దతు ధర సైతం క్వింటాల్‌కు రూ.1590 వరకు ఉండడం, గ్రామాల్లోనే ఐకేపీ, సింగిల్‌విండోల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుండడంతో రైతులు వరి వైపు చూస్తున్నారు. ఈనేపథ్యంలో పసుపు, మొక్కజొన్న సాగుచేసే భూములను, బీడు భూముల్లో నాట్లు వేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ట్రాక్టర్‌తో దున్నించి నాటు వేయిస్తే, పంట చేతికొచ్చే సమయంలో హార్వెస్టర్‌తో కోయిస్తే సరిపోతుందనే భావనతో రైతులు ఆసక్తి చూపుతున్నారు.

నాలుగెకరాల్లో..



ఎస్సారెస్పీ నీరు రావడంతో నాలుగెకరాల్లో వరి పంట సాగుచేస్తున్నాను. రబీలో వరి పంట దిగుబడులు కూడా ఎక్కువగా వస్తాయి. నీరురానప్పుడు తక్కువ విస్తీర్ణంలో వరి పొలం వేసేవాడిని. ఊర్లోనే కొనుగోలు చేస్తుండడంతో ఇబ్బందులు ఉండడం లేదు.

– సత్యనారాయణరెడ్డి, సారంగాపూర్

అనువైన వాతావరణం



జిల్లాలోని వాతావరణ పరిస్థితులు వరి పంటకు అనుకూలం. మంచి దిగుబడులు వస్తాయి. సాగునీరు వస్తుండడంతోపాటు వ్యవసాయబావుల్లోని నీరు ఇక్కడి రైతులకు వరం. జిల్లాలోని సాగు విస్తీర్ణంలో వరి పంట దాదాపు 70–80 శాతం సాగవుతుంది.

– భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి, జగిత్యాల

కొండగట్టు ఆలయాభివృద్ధికి చర్యలు

కలెక్టర్ శరత్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

జగిత్యాల: సుప్రసిద్ధ కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం అధికారులతో ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుడి సమీపంలోని 333 ఎకరాల ప్రభుత్వ భూమిని దేవస్థానానికి అప్పగించే చర్యలు చేపట్టాలన్నారు. దేవస్థానం పరిసరాల్లో 10లక్షల లీటర్ల సామర్థ్యంతో ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దొంగలమర్రి నుంచి ఆలయం వరకు విద్యుత్‌లైన్ వేయాలని తెలిపారు. జేసీ రాజేశం, డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, కొండగట్టు ఈవో అమరేందర్, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ రమణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

రైతు బాంధవులను అభినందించిన ఎంపీ

రాయికల్(జగిత్యాల): గల్ఫ్ దేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐలు తెలంగాణ ప్రాంతంలోని రైతుల సంక్షేమానికి తమవంతు సహకారమందించాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. దుబాయ్‌లోని రైతు బాంధవ కమిటీ సభ్యులు మండలంలోని కుమ్మరిపల్లికి చెందిన 20 మంది రైతులను దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. శుక్రవారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి ఎంపీ కవిత స్పందించి వారికి సోషల్ మీడియా ద్వారా ప్రత్యేక అభినందనలు తెలిపారు. వీరిని అదర్శంగా తీసుకోని వివిధ దేశాల్లోని సభ్యులు రైతుల సంక్షేమానికి పాటుపాడాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందజేస్తామని సాక్షికి తెలిపారు.

మల్యాలలో బ్యాలెట్ బాక్సులు భద్రం

గిడ్డంగి స్థలాన్ని పరిశీలించిన జేసీ రాజేశం



అధికారులతో మాట్లాడుతున్న జేసీ రాజేశం

మల్యాల(చొప్పదండి): పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వినియోగించనున్న బ్యాలెట్ బాక్సులను భద్రం చేసేందుకు మల్యాలలో భవనాలు అనువుగా ఉన్నాయని జేసీ రాజేశం అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌డబ్ల్యూఎస్ భవనంతోపాటు వ్యవసాయ ఏడీ కార్యాలయాన్ని శనివారం జేసీ పరిశీలించారు. భవనానికి ఒకటే ద్వారం ఉండాలని, కిటికీలు, ఇతర ద్వారాలను మూసివేయాలని అధికారులకు సూచించారు. వార్డులవారీగా ఓటర్ల జాబితా రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలో పంచాయతీరాజ్ ఎన్నికల కోసం సుమారు నాలుగు వేల బ్యాలెట్ బాక్సులను గిడ్డంగిలో భద్రపరచనున్నట్లు జేసీ తెలిపారు.

ఆక్రమణలు తొలగించాలి

మల్యాలలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసుకుంటున్నారని, ఐసీడీఎస్ భవన నిర్మాణం నిలిచిపోయిందని, మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనానికి నిధులు కేటాయించాలని ఎంపీపీ తైదల శ్రీలత, ఎంపీటీసీ దూస వెంకన్న కోరారు. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మల్హోత్ర, నాయబ్ తహసీల్దార్ ఎండీ.ఖాదర్, ఏఈ ఆంజనేయులు, ఆర్‌ఐ హరీశ్‌రావు, ఈవో రాంరెడ్డి, కార్యదర్శులు అనిత, సునీత, సలీం, రాజు, చంద్రశేఖర్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులు ఉల్లంఘిస్తే సహించం



మాట్లాడుతున్న సుభాష్

ధర్మపురి: బాలల హక్కులు ఉల్లంఘిస్తే సహించేది లేదని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలుస సుభాష్ అన్నారు. జిల్లా కో కన్వీనర్ మ్యాన సంతోష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని, విద్యా బోధనతో పాటు మంచి వైద్యం అందిస్తుందన్నారు. బాలలను పాఠశాలకు పంపించకుండా పనులకు తీసుకెళ్తే చట్టరీత్యా చర్యలుంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో బాలలపై జరుగుతున్న లైంగిక దాడులు, వెట్టిచాకిరి పనులను తీవ్రంగా ఖండిస్తున్నామని, సంరక్షణకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిడశెట్టి రాజు, చల్ల మనోజ్, వేముల నరేశ్, రాకేశ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నెలాఖరులోగా ఇంటింటికీ తాగునీరు..

సాక్షిప్రతినిధి, కరీంనగర్/అల్గునూర్:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ ఈనెల చివరిలోగా తాగు నీరు అందిస్తామని మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీలో మిషన్ భగీరథ పనుల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉమ్మడి జిల్లాలో పనుల ప్రగతిపై వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి మంత్రులు ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో పంపు సెట్ల పనులు పూర్తి చేసి ఈనెల 15న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. పనుల్లో ఆలస్యం అయితే ఉపేక్షించేది లేదని ఆయా పనుల వివరాలను రోజు వారీగా ముఖ్యమంత్రి కార్యదర్శికి, స్థానిక ఎమ్మెల్యే, తనకు అందించాలని అన్నారు. ముఖ్యమంత్రికి సిద్దిపేటపై ప్రత్యేక దృష్టి ఉన్నందున పనులు త్వరగా పూర్తి చేసి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మహ్మదాపూర్‌లో అటవీ ప్రాంతంలో కొండలతో పనులు ఆలస్యం అవుతున్నాయని ఎస్‌ఈ అమరేంద్ర తెలుపగా.. కారణాలు చెప్పకుండా సాయంత్రం వెళ్లి చూసి సమస్య పరిష్కరించాలని జేసీ బద్రి శ్రీనివాస్‌ను ఆదేశించారు. మిషన్ భగీరథకు సంబంధించి నూతనంగా వేయాల్సిన పైపులు అవసరం ఉంటే తిరిగి కొత్తగా అంచనాలు వేసుకోవడానికి ఆయా ఎస్‌ఈలకు అనుమతులు ఇచ్చినట్లు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కొత్తగా చేసు పనులకు అగ్రిమెంట్ అయిన వాటికి కొత్త ఎస్‌ఎస్‌ఆర్ వర్తిస్తుందని అన్నారు. ఇప్పటివరకు 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేశామని.. త్వరలోనే 24 వేల ఆవాసాలకు నదీ జలాలను శుద్ధి చేసి శుద్ధమైన నీరు అందిస్తామన్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్లతో కొంత మేర ఇబ్బందులు ఎదురతున్నాయని ఎస్‌ఈ తెలపగా అధికారులు సంయుక్తంగా పని చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి


కలెక్టర్ శరత్‌తో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం..
రాత్రి వరకు సమీక్షించిన మంత్రి ఈటల..

ఇంటింటికీ తాగు నీరు అందించే వరకు ఓట్లు అడగబోమని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, జనవరి నెలాఖరులోగా ఇంటింటికీ తాగు నీరందిస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పనుల పర్యవేక్షణ, పంపుహౌస్‌ల పరిశీలన అనంతరం కొద్దిసేపు అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. చీకటి పడుతుండటంతో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, స్మితా సబర్వాల్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు వెళ్లారు.ఈటల రాత్రి వరకు ఎల్‌ఎండీ గెస్టుహౌస్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కలల ప్రాజెక్టయినా మిషన్ భగీరథ పనులు వేగవంతంగా చేస్తున్నామని, గ్రామాలలో సమస్యలను ఎప్పటికప్పుడు స్థానిక ఎమ్మెల్యేలు ప్రతినెలా సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి విడత కింది పూర్తి స్థాయిలో నీరందించగా, రెండో విడత నీటిని వర్షాకాలంలో పూర్తి చేస్తామన్నారు. అని అన్నారు. రెండో ఫేస్ కింద పాత పైపులైన్ల స్థానంలో కొత్త వాటిని అమర్చి మిగిలిపోయిన పనులుపూర్తి చేసి, ఎల్‌ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరందిస్తామని మంత్రి రాజేందర్ సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 291 హ్యాబిటేషన్లకు, హుజూరాబాద్ నియోజకవర్గంలో 133 హ్యాబిటేషన్లకు, పెద్దపల్లి నియోజకవర్గంలో 108 హ్యాబిటేషన్లకు, రామగుండం నియోజకవర్గంలో 50 హ్యాబిటేషన్లకు, మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలో 468 హ్యాబిటేషన్లకు, చొప్పదండి నియోజకవర్గంలో 163 హ్యాబిటేషన్లకు ట్రయల్‌రన్‌లు నిర్వహించి తాగు నీరు అందిస్తామన్నారు. డబ్బా సెగ్మెంట్‌లలో ఈనెల 20 వరకు పనులు పూర్తి చేసి 22న ట్రయల్‌రన్ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్మనారాయణ, సీఎం ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, సిద్దిపేట, జగిత్యాల కలెక్టర్‌లు వెంకట్రామిరెడ్డి, శరత్, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్, సీఈ జగన్‌మోహన్‌రెడ్డి, కరీంనగర్ జేసీ బద్రి శ్రీనివాస్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


భగీరథ మోటార్లను పరిశీలిస్తున్న తుమ్మల, ప్రశాంత్‌రెడ్డి, స్మితాసబర్వాల్


భగీరథ పనుల వద్ద మంత్రి ఈటల


సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పోతర్ల గట్టయ్యకు ఇల్లొచ్చింది..!

- రిజిస్ట్రేషన్ చేసిన మాజీ ఏఎస్‌ఐ బినామీ సంగీత
- ఏసీబీ రంగప్రవేశంతో దిగొస్తున్న మాజీ ఏఎస్‌ఐ బినామీలు
- బాధితులకు రూ.3.20 కోట్ల విలువ చేసే ఏడు ఆస్తులు వాపసు
- ఏసీబీకి, 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపిన పోతర్ల గట్టయ్య
- బొబ్బల మోహన్‌రెడ్డిపై కరీంనగర్ టూ టౌన్‌లో మరో కేసు



సాక్షిప్రతినిధి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ ఏఎస్సై బొబ్బల మోహన్‌రెడ్డి బాధితుడు పోతర్ల గట్టయ్యకు ఇల్లొచ్చింది. అప్పు కింద గట్టయ్యకు చెందిన ఇల్లును మోహన్‌రెడ్డి జీపీఏకు బదులు ఆయన బినామీగా చెప్తున్న ఇట్రెడ్డి సంగీత పేరిట 2013 ఫిబ్రవరి 8న సేల్ కమ్ రిజిస్ట్రేషన్ చేయించారు. అక్రమ ఆస్తులు, మనీ లాండరింగ్ తదితర కేసుల్లో ఇరుక్కున్న మోహన్‌రెడ్డిపై ఏసీబీ, పోలీసుస్టేషన్లలో పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ డీసీ జె.పూర్ణచంద్రరావు ఆదేశాల మేరకు కరీంనగర్ అడిషనల్ ఎస్పీ టి.సుదర్శన్ సిబ్బందితో గతేడాది ఏప్రిల్‌లో దాడులు నిర్వహించారు. ఓ వైపు సీఐడీ విచారణ జరుగుతుండగా, మరోవైపు ఏసీబీ మాజీ ఏఎస్సైకి చెందిన ఆస్తుల చిట్టా విప్పింది. లోక్‌సత్తా, మోహన్‌రెడ్డి బాధితుల సంఘానికి ఏసీబీ బాసటగా నిలవడంతో బాధితులు ఒక్కరొక్కరుగా బయటకు వచ్చారు. ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య చేసిన ఫిర్యాదు మేరకు మోహన్‌రెడ్డితోపాటు ఏడుగురిపై కేసు నమోదు చేయగా, బినామీగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇట్రెడ్డి సంగీత దిగొచ్చింది. ఈ మేరకు సుమారు రూ.60 లక్షల విలువ ఇంటిని బాధితుడు గట్టయ్య పేరిట కరీంనగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో శనివారం బదలాయించింది. ఈ తతంగం జరుగుతుండగానే కరీంనగర్ నగరం కట్టరాంపూర్‌కు చెందిన నాగమల్ల వెంకటనర్సయ్య అనే బాధితుడి నుంచి ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఫిర్యాదుపై మరో కేసు నమోదు చేసింది. శనివారం తాజాగా గుర్రం అమరేంద్రి కరీంనగర్ టుటౌన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మోహన్‌రెడ్డిపై ఐపీసీ 448, 427, 384, 420, 406, 506, ఆర్/డబ్ల్యూ 34తోపాటు ఆయుధాల చట్టం 25(1)(ఎ), ఏపీ మనీలాండరింగ్ యాక్ట్ (తెలంగాణా ఏరియా) 1349ల కింద స్టేషన్ హౌస్ ఆఫీసర్ తాళ్లపెల్లి మహేశ్ కేసు నమోదు చేశారు. మోహన్ రెడ్డితో పాటు బత్తిని తిరుపతిగౌడ్, ఇట్టిరెడ్డి శ్రీపాల్ రెడ్డి, పూదరి శ్రీనివాస్‌లతో పాటు 10 మందిని పోలీసు ఈ కేసులో చేర్చారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో మూడు కేసులు మోహన్ రెడ్డిపై నమోదు కాగా, బాధితుల ఫిర్యాదుల మేరకు ఆయన బినామీలు దిగొస్తున్నారు.

తెలంగాణలో తొలిగా బినామీ ఆస్తుల మార్పిడి..
ఏసీబీ చొరవతో రూ.3.20 కోట్ల ఆస్తులు వాపస్..

బినామీ వ్యాపారం, ఆస్తుల లావాదేవీలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2016 చట్టం తీసుకు వచ్చింది. బినామీ లావాదేవీలు చేశారని నిరూపణ జరిగితే చాలు ఆరు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అమలు చేసే అవకాశం ఉంది.సంచలనం కలిగించిన మాజీ ఏఎస్ఐ మోహన్ రెడ్డి వ్యవహారంలో బాధితుల ఫిర్యాదుల మేరకు అవినీతి నిరోధక శాఖ ఇదే అస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో మాజీ ఏఎస్ఐ మోహన్ రెడ్డి బినామీలు ఒక్కరొక్కరుగా దిగొస్తున్నారు. మొదటగా పులుగం మల్లేశం అనే బినామీ గోనె రాజిరెడ్డికి చెందిన రూ.30లక్షల విలువైన అపార్టుమెంట్‌ను తిరిగి రిజిస్ట్రేషన్ చేయించగా.. శనివారం ఇట్రెడ్డి సంగీత అనే మరో బినామీ కరీంనగర్‌లో పోతర్ల గట్టయ్యకు చెందిన సుమారు రూ.60 లక్షల విలువ చేసే ఇల్లు తిరిగి గట్టయ్య పేరిట చేసింది. దీంతో ఇప్పటి వరకు మోహన్ రెడ్డి కేసులో బినామీలుగా చెప్పబడుతున్న ఆరుగురు వ్యక్తులు సుమారు రూ.3.20 కోట్ల విలువ చేసే ఆస్తులను ఏసీబీ చొరవతో బాధితులకు బదలాయించడంతో వారి కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 'తల్లి కర్మకాండలకు సైతం హాజరు కానివ్వలేదన్న' గట్టయ్య ఆవేదనపై 'సాక్షి' మెయిన్ పేజీలో కథనంపై అవినీతి నిరోధక, పోలీసుశాఖల ఉన్నతాధికారు లు స్పందించారు. బాధితులకు సత్వర న్యాయం కోసం కృషి చేస్తున్న ఏసీబీ అడిషనల్ ఎస్పీ సుదర్శన్ బినామీలపై కేసు నమోదు చేయడం వల్ల పోతర్ల గట్టయ్యకు తన ఇల్లు తనకు దక్కిది.

ఏసీబీ అధికారులు, 'సాక్షి'కి కృతజ్ఞతలు..
అందరికీ న్యాయం జరగాలి... : పోతర్ల గట్టయ్య

2013లో అప్పు తీసుకున్నందుకు తనఖా పెట్టుకోవాల్సిన మోహన్‌రెడ్డి నా ఇల్లును ఏకంగా ఆయన బినామీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఎప్పటికప్పుడు వడ్డీ చెల్లించినా ఇల్లే కాకుండా దౌర్జన్యంగా వ్యవసాయ భూమి కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. దీనిపై పలుమార్లు అప్పటి పోలీసులు, సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌ను సార్‌ను కలిసి ఫిర్యాదు చేయడం వల్ల నాకు న్యాయం జరిగింది. మా బాధలు, ఇబ్బందులు పట్టించుకున్న ఏసీబీ అధికారులు, 'సాక్షి'కి ధన్యవాదాలు.

ఆదివారం । జనవరి । 7 । 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

గుంటూరు / కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.4°/15.4° 30.0/11.2

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

W


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

పేదల ప్రాణాలకు విలువ లేదా?



రాజన్నసిరిసిల్ల జిల్లాలోకి ప్రవేశిస్తున్న చలో నేరెళ్ల పాదయాత్ర

ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్న సర్కార్

- థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఎస్పీ విశ్వజిత్‌ను సస్పెండ్ చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలి
- నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- 'చలో నేరెళ్ల' పాదయాత్ర ముగింపు సభలో కమ్యూనిస్టు నేతలు
- ఇసుక దందా నడిపించేది సర్కార్ పెద్దల బంధువులే : ప్రొఫెసర్ కోదండరామ్
- జేఏసీ నేతల ముందు బోరున విలపించిన నేరెళ్ల బాధితులు
- సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు కొనసాగిన ప్రజా సంఘాల పాదయాత్ర

సిరిసిల్లరూరల్: నేరెళ్ల ఘటన జరిగి ఆర్నెళ్లు గడుస్తున్నా థర్డ్‌డిగ్రీ బాధితులకు న్యాయం జరగలేదని, బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోలేదని వామపక్ష పార్టీల నాయకులు మండిపడ్డారు. నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో వామపక్ష పార్టీలు, జేఏసీ నాయకులు శనివారం సిద్దిపేట జిల్లా నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా నేరెళ్లలో నిర్వహించిన సంఘీభావ సభలో ప్రొఫెసర్ కోదండ రామ్ మాట్లాడారు. సర్కార్‌లోని పెద్దల బంధువులు ఇసుక దందా నిర్వహిస్తున్నారని, దీనిని ప్రశ్నించినందుకే నేరెళ్లవాసులపై పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు చట్టవిరుద్ధంగా వ్యవహరించిన ఎస్పీ విశ్వజిత్‌పై చర్య తీసుకోవాల్సిందిపోయి కాపాడేందుకు యత్నిస్తున్నారని అన్నారు. స్పీడ్‌బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించినందుకు నాలుగు ప్రాణాలు ఇసుక లారీల కిందపడి పోతే.. రెండు లారీలు తగుల బెట్టినందుకు పోలీసులు వారం రోజులపాటు గ్రామస్తులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, పరిహారం అందించాలని, పునరావాసం కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఇవి ప్రభుత్వ హత్యలు

ఇసుక రవాణాతో జరిగే ప్రమాదాల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇవి ప్రమాదాలు కావని, ప్రభుత్వ హత్యలేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే దానిని అతిక్రమించారన్నారు. ఇప్పటికి నేరెళ్ల బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. పార్టీలు మారినా, పాలకులు మారినా పేదల బతుకులు మారడం లేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసు రాజ్యం కొనసాగుతోందని, ప్రభుత్వానికి ఇసుక ద్వారా వచ్చే ఆదాయమే తప్ప ఇసుక మాఫియా చేతిలో బలయ్యే పేదల ప్రాణాలపై శ్రద్ధ లేదన్నారు.పోలీసుల వేధింపులు భరించలేకే హరీశ్ అనే బాధితుడు కలెక్టరేట్‌లో ఆత్మహత్యకు యత్నించాడన్నారు.

చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

నేరెళ్ల బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. టీఆర్‌ఎస్ సర్కార్ పతనం నేరెళ్ల గ్రామం నుంచే ప్రారంభమైందన్నారు. తమకు జరిగిన అన్యాయం, థర్డ్‌డిగ్రీ ప్రయోగం, పోలీసుల వేధింపులు తదితర అంశాలను నేరెళ్ల బాధితులు జేఏసీ నాయకుల ఎదుట వెల్లడించారు. తమకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులపై పెట్టిన కేసును ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకోబోమని అన్నారు. కాగా 'చలో నేరెళ్ల' పాదయాత్రపై అడుగడుగునా పోలీసు నిఘా కొనసాగింది. మఫ్టీ పోలీసులు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించినట్లు తెలిసింది.

కోటిలింగాలకు పూర్వవైభవం

పర్యాటక క్షేత్రంగా ఉమ్మడి కరీంనగర్

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్
- బోట్లను ప్రారంభించిన మంత్రి, చీఫ్‌విప్



లాంచీలో మంత్రి ఈటల, నాయకులు, అధికారులు

సాక్షి, జగిత్యాల:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను గొప్ప పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ధర్మపురి లక్ష్మీ నృసింహస్వామి, వేములవాడ రాజ రాజేశ్వరస్వామి, కొండగట్టు ఆంజనేయస్వామి, కోటిలింగాలను కలుపుతూ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. వెల్గటూరు మండలం కోటిలింగాల గోదారి తీరాన ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో 20కిలోమీటర్ల మేర ప్రయాణించేందుకు వీలుగా బోట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ.. కోటిలింగాల ప్రాశస్త్యాన్ని ప్రపంచ తెలుగు మహాసభల్లో కవులు అభివర్ణించారన్నారు. ఈ ప్రాంతంలో అతిథిగృహాలు, రెస్టారెంట్లు, మరిన్ని బోట్లు ఏర్పాటు చేస్తామన్నారు.

ఆలయాల అభివృద్ధి..

ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. సమైక్య పాలనలో తెలంగాణ ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు వివక్షకు గురయ్యాయని చెప్పారు. శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి నేరుగా నిధులు కేటాయించిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.పుణ్యక్షేత్రంలోని గోదారి ఒడ్డున శాతాకర్ణి, పులోమామి బోట్లను ప్రారంభించామన్నారు.

జిల్లా అభివృద్ధికి అడుగు..

కలెక్టర్ శరత్ మాట్లాడుతూ కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభోత్సవంతో జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అడుగుపడిందన్నారు. గోదారి అవతలి వైపు ఓ అతిథిగృహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిలాలోని రోల్లవాగు, కొండగట్టు, కోటిలింగాల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధం చేసి ప్ర భుత్వానికి నివేదికలు పంపినట్లు వివరించారు. ఏడాది పొడవునా కోటిలింగాల ప్రాంతంలో నీళ్లుండేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. కోటిలింగాల పుణ్యక్షేత్ర అభివృద్ధికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పూర్ణకుంభంతో స్వాగతం..

అంతకు ముందుఅతిథులను కోటిలింగాల ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, లక్ష్మీనృసింహస్వామి ఆలయ చైర్మన్ ఎల్లా ల శ్రీకాంత్‌రెడ్డి, బాదినేని రాజేందర్, ఒరుగంటి రమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు ముల్కల్ల గంగారం, దేవమ్మ, రాజేశ్వరరావు, నాయక్ సర్పంచ్ కవిత, ఎంపీటీసీ గోళ్ల శంకరయ్య పాల్గొన్నారు.




బోటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల



మంత్రిని, విప్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

(Dwaraka) https://t.me/telugudailynews



జగిత్యాల : 97053 46639, జగిత్యాల రూరల్ : 96034 62574, జగిత్యాలజోన్/అగ్రికల్చర్ : 97053 46640
జగిత్యాలటౌన్ : 96767 63659, సారంగాపూర్ : 94901 83613, రాయికల్ : 94400 78781
మేడిపల్లి : 97053 46649, బీర్‌పూర్ : 81795 58285

(Dwaraka) https://t.me/telugudailynews



జగిత్యాల: సాంకేతిక యుగంలో కాలంతో పాటు పరుగులు తీస్తేనే జీవనం సాగించగలం. ఉదయం లేసింది మొదలు రాత్రి పడుకునే వరకు ఒకటే హడావుడి. దీంతో విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారు. వ్యాపారులు, ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు మోస్తూ ఉండటంతో మరింత ఒత్తిడికి లోనవుతున్నారు. వీటన్నింటిని అధిగమించాలంటే ఉదయం పూట నడవడమే మంచిదంటున్నారు నిపుణులు. దీంతో నిత్యం ఉదయం, సాయంత్రం నడకకు సై అంటున్నారు. ఆరోగ్యం బాగుండాలనే ఉధేశ్యంతో డాక్టర్ల సలహా మేరకు నడకను మించిన మందులేదని చెప్పడంతో అనేక మంది నడకపై ఆసక్తిచూపుతున్నారు.

నడక మంచిదే..!

- మార్నింగ్ వాక్‌పై మక్కువ
- రోజూవారీ కార్యకలాపాలు నడకతోనే షురూ
- ఆసక్తి చూపుతున్న ప్రజలు

వడివడి అడుగులు...

ప్రస్తుతం హైటెక్ యుగంలో పని ఒత్తిడి, కుటుంబ బాధ్యతలతో రోగాల బారిన పడటంతో ఎక్కువగా ప్రజలు ఆరోగ్యానికి సముచిత స్థానం ఇస్తున్నారు. రోజూ ఉదయాన్నే నడకతో దైనందిన కార్యక్రమాలు ప్రారంభిస్తున్నారు. గతంలో ఇక్కడ పురుషులే మార్నింగ్‌కు వాక్ చేసే వారు ఇప్పుడు మహిళలు కూడ అధిక సంఖ్య లో నడక సాగిస్తున్నారు. జగిత్యాలలోని మినీస్టేడియం, ఎస్‌కేఎన్‌ఆర్ గ్రౌండ్, బైపాస్‌రోడ్, కొత్తబస్టాండ్, గీతావిద్యాలయం గ్రౌండ్ తదితర మైదానాల్లో ఉదయం వాకర్ల సందడితో కళకళలాడుతున్నాయి.



ఆరోగ్యానికి ప్రాధాన్యం



ఆరు గంటల కల్లా నిద్రలేచి మార్నింగ్ వాక్‌కు వెళ్తా. తర్వాత పేపర్ చదివి పాఠశాలకు వెళ్తాను. వాకింగ్ చేయడంతో బీపీ, షుగర్, తదితర వ్యాధులు అదుపులో ఉంటాయి. ప్రతి ఒక్కరు వాకింగ్ చేస్తే వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చు.

– మచ్చ శంకర్, ఉపాధ్యాయుడు

ఉల్లాసంగా ఉంది



మార్నింగ్ వాకింగ్ వెళ్తుంటా. ఉదయం స్కూల్‌కు వెళ్లే సమయం వరకు గ్రౌండ్‌కు వెళ్లి వస్తుంటాను. వాకింగ్‌తో ఉల్లాసంగా ఉంటుంది. స్కూల్ టైం వరకు పిల్లలను రెడీ చేసి స్కూల్‌కు వెళ్తా. వాకింగ్‌తో రోజంతా అలసట ఉండదు.**– విజేత, ఉపాధ్యాయురాలు**

పబ్లిక్ డిమాండ్...

ఆహార తనిఖీలు చేపట్టాలి



జిల్లా కేంద్రంలో కొన్ని హోటళ్లలో, రెస్టారెంట్లలో కల్తీ నూనె వాడుతున్నారు. అలాగే కుళ్లిపోయిన మాంసంను వినియోగదారులకు అందజేస్తున్నారు. ఆహారంలో నాణ్యత నియమాలు పాటించడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి

– దినేష్, జగిత్యాల

చర్యలు తీసుకోవాలి



జిల్లా కేంద్రంలో ఎక్కువ శాతం ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులు నివసిస్తున్నారు. సెలవుల్లో ఉల్లాసంగా గడపడానికి ఉన్న ఒక్క పార్కు సరిపోవడం లేదు. కొత్త బస్టాండ్‌లో ఉన్న పార్కును మరింత అభివృద్ధి చేసి, రామాలయం వద్ద గల ఖాళీ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలి

– శంకర్, జగిత్యాల

పనులు పూర్తి చేయాలి



జిల్లా కేంద్రంలోని మినిస్టేడియంలో గల ఇండోర్ స్టేడియం పనులు ఏళ్లు గడిచినా పూర్తి కావడం లేదు. ఇండోర్ స్టేడియంలో ఉడెన్ ఫ్లోర్, డ్రెస్సింగ్ రూంలు ఇంకా పూర్తి కాకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి.

– గోపి, జగిత్యాల

– జగిత్యాల



ప్రభుత్వ పాఠశాలనే..!

జగిత్యాలజోన్: ప్రభుత్వ పాఠశాల అంటే ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ వేసుకున్న విద్యార్థులు కనిపిస్తారు. అయితే జగిత్యాల మండలం సంగంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాత్రం ప్రైవేట్ పాఠశాల మాదిరిగా ఎల్లో కలర్ టీషర్ట్‌లు ధరించి ఆకర్షణీయంగా కనిపించారు. అంతేకాకుండా క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు. రెండు రోజుల క్రితం పాఠశాలను డీఈవో వెంకటేశ్వర్లు సందర్శించగా ఈ దృశ్యం కనిపించింది. పాఠశాల సిబ్బందిని డీఈవో అభినందించారు.

కాలనీ సమస్యలు...

జగిత్యాల మున్సిపాలిటిలోని 38వ వార్డులో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఈ వార్డులో ముఖ్యంగా డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ పనులు పూర్తికాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

- ఈ వార్డులో డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడంతో మురికినీరు బయటకు వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికినీరు బయటకు రావడంతో ఇబ్బందిగా మారిందని కాలనీవాసులు పేర్కొంటున్నారు.
- ఈ కాలనీలో దోమల సమస్య కూడ అధికంగా ఉందని, ఫాగింగ్ అప్పుడప్పుడే చేస్తున్నారని, పందులు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు. నిత్యం ఫాగింగ్ చేయాలని కోరుతున్నారు.
- ఈ వార్డులో సీసీరోడ్లు పూర్తిస్థాయిలో లేవు. మట్టిరోడ్లతో ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు తెలిపారు. సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని.
- కొత్త విద్యుత్ స్తంభాలు వేయాలని, అక్కడక్కడ చెడిపోయాయని తెలిపారు. ఇటీవలే ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ స్తంభాలు సక్రమంగా లేవని నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వార్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



38వ వార్డు చివరి వార్డు కావడంతో సమస్యలున్నాయి. ఈ వార్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ముఖ్యంగా డ్రెయినేజీ సమస్య అధికంగా ఉంది. అధికారులు ప్రత్యేక నిధులు కేటాయించాలి. కాలనీ అభివృద్ధికి కృషి చేశా. మరిన్ని నిధులు కేటాయించాలి. **– ఏనుగుల నిర్మల, 38వ వార్డు కౌన్సిలర్**



విద్యార్థుల పిక్నిక్...

మేడిపెల్లి: మండలంలోని ఒడ్యాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శనివారం గ్రామ శివారులో గల మామిడి తోటకు పిక్నిక్ వెళ్లారు. అక్కడ ఆటపాటలతో గడిపారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. విద్యార్థులకు మనోవికాసానికి ఇలాంటివి ఉపయోగపడుతాయని హెచ్‌ఎం త్రిలోచన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ సయ్యద్‌పాష, శ్రీనివాస్, శ్రీధర్, ఓదెలు పాల్గొన్నారు.





నాట్య నివేదన

వేములవాడ: నాద, లయబ్రహ్మ కర్ణాటక సంగీత వాగ్గేయకారుడు త్యాగరాజస్వామికి కళాకురులు నృత్య నివేదన సమర్పించారు. పురి విప్పిన మయూరాలను తలపించే నాట్య కౌశల్యాన్ని ప్రదర్శించారు. వేములవాడ రాజన్న సన్నిధిలో శనివారం రాత్రి రమణిసిద్ధి, మద్దారి ఉషారాణి, హైదరాబాద్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థుల బృందాలు ప్రదర్శించిన కూచిపూడి సభికులను అమితంగా ఆకట్టుకుంది.





'కర్ర'ంటు స్తంభాలు

నారుమడి.. నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న పొలాలు.. ఆహ్లాద వాతావరణం... కానీ ఇక్కడో రైతన్న తన బోరు వద్దకు కరెంటు పోళ్లకు బదులు కర్రపోళ్లకు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేశాడు. వాటికి స్టార్టర్‌ను అమర్చి బోరువద్ద ఏర్పరుచుకున్నాడు. కరెంటు స్తంభాల మాదిరిగానే ఏర్పరుచుకున్న 'కర్రంటు' స్తంభాలు పెద్దపల్లి శివారు హనుమంతునిపేట గ్రామంలో కనిపించాయి.

- ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు



చౌటి లక్ష్మణమూర్తి



పంచరత్న గానం గావిస్తున్న కళాకారులు

వేములవాడ: వేములవాడ రాజన్న సన్నిధిలో ఐదురోజుల పాటు జరిగే త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్యశర్మ ఆధ్వర్యంలో అర్చకుల బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి, త్యాగరాజస్వామి చిత్రపటాన్ని నగర సంకీర్తన ద్వారా పుర వీధుల గుండా సభావేదిక వద్దకు తీసుకొచ్చారు. స్థానిక సరస్వతి శిశుమందిరం విద్యార్థినులు కోలాటం విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉపన్యాసకులు చౌటి లక్ష్మణశాస్త్రిచే త్యాగరాజస్వామి జీవిత విశేషాలు, గీత, నరహరి, రేవతి బృందంచే పంచరత్న గానం, సాయంత్రం 5 గంటలకు ఆలిండియా రేడియో కళాకారిణి వర్ధినిచే శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమాలు జరిగాయి.

నేటి కార్యక్రమాలు

ఆదివారం ఉదయం 9 గంటలకు సుద్దపల్లి లలిత, శ్రీకుమారి చే భక్తి సంగీత విభావరి, 10 గంటలకు శ్రీ రాంభట్టార్ చే హరికథ, మధ్యాహ్నం 12 గంటలకు ఉమాపతి, పవన్ చే భక్తి సంగీతం, 2 గంటలకు శివసాయి కృష్ణ భజన మండలిచే నామ సంకీర్తన, 3 గంటలకు అనిత బృందంచే భక్తి సంగీతం, సాయంత్రం 4 గంటలకు మధుబాబుచే భక్తి సంగీత విభావరి, 5 గంటలకు కుమారి మంగళంపల్లి అభిజ్ఞ చే శాస్త్రీయ భక్తి విభావరి, 6 గంటలకు డాక్టర్ మల్లికార్జున్ చే శాస్త్రీయ సంగీత కచేరి, రాత్రి 7.30 గంటలకు డి. శ్రీనివాస్ చే వీణ, సోలో కచేరి, 8.30 గంటలకు బీ. సుధీర్‌రావు చే కూచిపూడి నృత్య ప్రదర్శన, 9.30 గంటలకు భక్తరామదాసు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల చే కూచిపూడి నృత్య ప్రదర్శన, 10 గంటలకు ప్రతాప వేదజ్ఞ నృత్యమాల అకాడమి చే కూచిపూడి నాట్య ప్రదర్శన, 10.30 సాంస్కృతికి కళాకేంద్రం చే ఉషా పరిణయం పౌరాణిక నాటక ప్రదర్శనలు ఉంటాయని ఉత్సవాల ఇన్‌చార్జి రామయ్యశర్మ తెలిపారు.

అధికార ముసుగులో వనరుల దోపిడీ

- సిరిసిల్ల జిల్లాకు ఒరగబెట్టిందేమీ లేదు
- టెక్స్‌టైల్ హబ్‌ను వరంగల్‌కు పంపిస్తారా..?
- రాజన్న గుడి అభివృద్ధికి చేసిందేమీ లేదు
- కార్మిక, ధార్మిక క్షేత్రాలపై టీఆర్‌ఎస్ వివక్ష
- ఇసుక దోపిడీపై 9న కలెక్టరేట్ ముట్టడి
- కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయం



మాట్లాడుతున్న మృత్యుంజయం

సిరిసిల్లటౌన్: మూడున్నరేళ్లుగా అధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా వనరులను దోపిడీ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటుకం మృత్యుంజయం అన్నారు. శనివారం సిరిసిల్ల పద్మశాలి కల్యాణ మండపంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే పవర్‌లూం రంగానికి పేరెన్నికైన సిరిసిల్లను వదిలి వరంగల్ టెక్స్‌టైల్ హబ్‌ను ఏర్పాటు చేయడంలో మర్మమేమిటని అధికార పార్టీని ప్రశ్నించారు. రెండుసార్లు వేములవాడ రాజన్న సన్నిధికి వచ్చి రూ.400కోట్లలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్న సీఎం కేసీఆర్ ఇప్పటి వరకూ ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలను విభజించి ఎక్కడికక్కడే వనరులను దోచుకున్నారే..తప్ప జిల్లా ఏర్పడ్డాక ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గోదావరి నీటిని మల్లన్నసాగర్‌కు తరలించాలన్న ఆలోచనకు తాము అడ్డు కాదని, ఎగువమానేరుకు జలకళ తెచ్చాకే ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు. కార్మిక, ధార్మిక క్షేత్రాలైన సిరిసిల్ల, వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయలేదని ప్రజలు మండిపడుతున్నారన్నారు. కేటీఆర్ ఇలాకాలోనే ఇసుక దందాపై నేరెళ్ల ఘటన ద్వారా జాతీయస్థాయిలో దుమారం రేగినా..అధికార పార్టీ అనుయాయులు ఇప్పటికీ అక్రమ రవాణా ఆపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానేరు, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలతో నాలుగు మీటర్ల లోతున భూగర్భ జలాలు అడుగంటడం టీఆర్‌ఎస్ సర్కారు అక్రమాలకు నిదర్శనంగా చెప్పుకొచ్చారు. ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం సాగిస్తోందన్నారు. సిరిసిల్ల కేంద్రంగా సాగుతున్న ఇసుక రవాణాపై ఈనెల 9న సిరిసిల్ల కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పీసీసీ కార్యదర్శి నాగుల సత్యనారాయణ, ఫ్లోర్ లీడర్ బుర్ర నారాయణ, కౌన్సిలర్ వెల్ముల స్వరూప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు చి. చంద్రశేఖర్, ముఖ్య నాయకులు కామునివనిత, సాగరం వెంకటస్వామి, దొమ్మాటి నర్సయ్య, బుర్ర రాములు, ఎడగండి స్వామి, ఎర్రం రాజు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION

■ **Direct 10th, Inter, Degree (All),** PG(All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, Ph.D, St.Aloysius March Exams. 9160081597, 7093266087. [HA-50868]

Real Estate

HOUSE FOE SALE

■ కరీంనగర్, విద్యానగర్ ఆదిత్య సూపర్ మార్కెట్ లైన్, సువిద్యా స్కూల్ వెనుక H.No.10-2-711, 300 గ॥లో 2 బెడ్ రూం, హాల్, కిచెన్ గల బిల్డింగ్ అమ్మబడును. 85 లక్షలు 9293145401 నో బ్రోకర్స్ [W-680992]

PLOT FOE SALE

■ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688317]

కమర్షియల్ ప్లాటు అమ్మకం

■ **HNK, గోపాల్‌పురం** 100' Ft క్రాస్‌రోడ్‌లో 1000 చ॥గ॥ల కమర్షియల్ ప్లాటు షాపింగ్స్, నర్సింగ్ హోమ్స్‌కు అనుకూలమైన ప్లాటు అమ్మబడును. (నో బ్రోకర్స్) సెల్: 7989432703. [W-680935]

పండ్లతోట అమ్మకం

■ **134 ఎకరాల పండ్లతోట** నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

Services

TOURS & TRAVELS

■ 27/1 గంగాసాగర్ + కామక్య, 18/2 & 6/2 కాశీ, 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. ఫోన్ : 93983 36779. [V- 599930]

DISTRIBUTORS

■ గప్‌చుప్, కట్‌లెట్, థర్మాకోల్ ప్లేట్స్ అమ్ముటకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.మినిమమ్ స్వల్ప పెట్టుబడి కావలెను. ప్రతిరోజు లాభం కలదు. Joy's ఇండస్ట్రీస్, Hyd. 9553686212, 8179938838. [H-695816]

BUSINESS OFFER

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీ మాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V- 688784]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

Wanted

■ T.S. కొత్త జిల్లాలో S.B.C.O. సంస్థలో పర్మినెంట్ ఉద్యోగాలు. అ: 10th to డిగ్రీ, వ: 18 to 26 సం॥లోపు వారు. నో ఫీజు, ఫ్రీ రూం. గ్రామీణ దూర ప్రాంతాల వారికి స్పాట్ జాయినింగ్. సెల్: 7981166439, 9550536174 [K-872394]

■ ప్రముఖTS Govt. (R) కంపెనీలో Jobs కలవు.Q:7th,10th,Inter, Degree (P/F), A: 18-24, జీ:10వేలు ఆపైన నో ఫీజు, రూం ఫ్రీ. సంప్రః 7893793179. [T-0890793]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌లో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 9515119570, 98493 26690. [B-0886509]

■ **Wanted Sales Representatives** for Reputed Surgical Organization in TELANGANA (Attractive Package) Mail your to hst2988@gmail.com. [L-604000]

■ **MNC కంపెనీలో పనిచేయుటకు Male** & Female కావలెను. Q: 10th + 2 to P.G. వరకు. ఫోన్: 9030356024, Email: pragathiinfotech0703@gmail.com [HA-2193]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులోఉండి ఇంటిపని, వంటపని, వృద్దుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

■ హైదరాబాద్‌లో సీనియర్ సిటిజన్ జంటను చూసుకోవటానికి 45 నుండి 55 వయస్సు గల తెలుగు చదవగల తెలంగాణకు చెందిన ఆడమనిషి కావలెను. వసతి కలదు. సంప్ర: 7337595910. [H-694887]

For Classified Advertisements Contact:
9676704147
9652441388

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

(Dwaraka) https://t.me/telugudailynews



(Dwaraka) https://t.me/telugudailynews

విదేశాల్లో మనోళ్లు

సొంత కంపెనీలతో పలువురికి ఉపాధి

ప్రతీ కన్నీటిబొట్టు దానివెనుక కష్టాన్ని చెబుతుంది.. మానవత్వం మాత్రమే కన్నీరు తుడవడమెలానో చెబుతుంది. ఆ మానవత్వం చాటుకుంటున్నారు ఎన్ఆర్ఐలు. జీవిత ప్రయాణంలో ఎన్నో సమస్యలు.. మరెన్నో బాధలు ఎదుర్కొని ఉన్నత స్థితికి చేరుకుని మాతృభూమి రుణం తీర్చుకుంటున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటున్నారు. ఈనెల 9న ఎన్ఆర్ఐ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రవాసుల సహకారం.. సేవాభావం.. ఎదుగుదల.. విదేశాల్లో సాంస్కృతిక వైభవంపై ఈవారం వీకెండ్..



పనికోసం వెళ్లి ఫ్యాక్టరీ పెట్టాడు..

కోరుట్ల: ఉపాధి కోసం ఓ యువకుడు దుబాయ్ బాట పట్టాడు. అక్కడ చిన్నచితకా పనులు చేసుకుంటూ అవస్థలు పడుతూ తన తోటి వారికి సాయంగా నిలవాలన్న ఆలోచన చేశాడు. అక్కడే ఉన్న కేరళకు చెందిన మరో మిత్రుని సాయం తీసుకున్నాడు. సొంతంగా కంపెనీ స్థాపించి పది మందికి ఉపాధి కల్పించేస్థాయికి ఎదిగాడు. సిరిసిల్ల రాజన్న జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బండారు నర్సయ్య 20 ఏళ్ల క్రితం కోరుట్లలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేసేవాడు. కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ సమయంలో గల్ఫ్ దేశాలపై ఉన్న మోజుతో దుబాయ్‌కి వలస వెళ్లాడు. 2003లో వెళ్లిన నర్సయ్య ఐదేళ్లు లేబర్‌గా పనిచేశాడు. దుబాయ్‌లో కోల్డ్‌స్టోరేజీలకు ఏసీ ఫిట్టింగ్, రిపేరింగ్‌కు అధిక డిమాండ్ ఉన్న విషయాన్ని గమనించాడు. తన ఆలోచనలకు తోడుగా అక్కడే పనిచేస్తున్న కేరళకు చెందిన మిత్రుడు సునీల్ సాయం తీసుకున్నాడు.

సొంత కంపెనీ..

2008లో ఓమర్ మహ్మద్ ఆల్‌మర్దూకీ టెక్నికల్ వర్క్స్ అండ్ ఏయిర్‌కండిషన్ కంపెనీ లైసెన్స్ తీసుకుని కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం పనులు చేపట్టారు. ఏసీ పిట్టింగ్, రిపేరింగ్ పనులను కంపెనీల ఆర్డర్ ప్రకారం చేయించడం మొదలెట్టారు. అనతి కాలంలోనే మార్కెట్‌లో పట్టు సాధించాడు. క్రమంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పలువురు యువకుల ను తన కంపెనీలో నియమించుకున్నాడు.

సొంత ఊరికి కొంత సాయం

వేములవాడ: సొంత గడ్డకు కొంతైనా చేయాలి... ఉపాధి కరువై ఉన్న ఊరిని, కన్నవాళ్లను వదిలి పొట్టకూటి కోసం దుబాయ్‌కి వచ్చిన తెలుగువారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నాడు వేములవాడకు చెందిన ఎన్ఆర్ఐ తోట రామ్‌కుమార్. 1989లో గల్ఫ్ వెళ్లిన రామ్‌కుమార్ అందరిలాగే అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఎస్ఆర్ఆర్ (శ్రీరాజరాజేశ్వర) వేములాడ రాజన్న పేరుతో బిల్డింగ్ మెటీరియల్ సరఫరా చేసే వ్యాపారం చేస్తున్నారు. ఇందులో దాదాపు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆర్థికంగా స్థిరపడిన రామ్‌కుమార్ ఏటా రూ.10 లక్షలు సొంత ఊరు వేములవాడ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నాడు.





సొంత ఊరి సేవలో...

ఉపాధి వెతుక్కుంటూ దుబాయ్ వెళ్లిన తోట రామ్‌కుమార్ 28 ఏళ్లుగా భార్య స్వప్న, కుమారులు రాహుల్, రోహన్, కూతురు రోష్నితో కలిసి అక్కడే ఉంటున్నారు. పండుగలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో వేములవాడకు వస్తుంటారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న తమ వార్డు సుబ్రమణ్యంనగర్‌లో బోరు వేయించారు. అంజనీనగర్‌లో మరో బోరు వేయించి మోటారు అందజేశారు. ముస్లిం ఈద్గా వద్ద రూ.లక్షతో బోరు వేయించారు. రూ.50 వేలతో మోటార్ బిగించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం చేసేందుకు రూ.21 వేలతో ప్లేట్లు అందజేశారు. సరస్వతి శిశుమందిరంలోనూ బోరు వేయించారు. డప్పు కళాకారులను ప్రోత్సహించేందుకు డ్రెస్సులు అందజేశారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పురస్కారం అందిస్తూ విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు.

గల్ఫ్ బాధితులకు అండగా..

దుబాయ్‌లో ఉంటూ అనేక ఇబ్బందులుపడుతున్నవారి కష్టాలు తీర్చేందుకు రామ్‌కుమార్ తనవంతు కృషి చేస్తున్నారు. గల్ఫ్ బాధితుల కష్టాలు తెలుసుకునేందుకు వెళ్లిన మంత్రులకు ప్రత్యేక ఆతిథ్యం ఇవ్వడంతోపాటు వారి వెంట ఉంటూ కార్మికుల కష్టాలను వారికి వివరిస్తున్నారు. ఇబ్బందుల్లో ఉన్న గల్ఫ్ బాధితులకు అండగా నిలుస్తున్నారు.



కూలీగా వెళ్లి..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): వీర్నపల్లి మండలం అడవిపదిరకు చెందిన రాధారపు సత్యం 15 ఏళ్ల క్రితం పొట్టచేత పట్టుకుని దుబాయ్‌కి వలస వెళ్లాడు. తాను పడ్డ కష్టాలు మరొకరు పడకూడదనే ఉద్దేశంతో ఎంతో మంది విద్యార్థులు, నిరుపేదలకు చేయూతనందిస్తున్నారు. ఈక్రమంలో దుబాయ్‌లో పదేళ్ల క్రితం ఎల్ఎంపీకేస్ కంపెనీని ప్రారంభించి ఈ ప్రాంతానికి చెందిన 600 మందిని అక్కడికి తీసుకెళ్లి తన కంపెనీ ద్వారా ఉపాధి కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఆలయాలు, పాఠశాలలకు ప్రొజెక్టర్లు, ప్రింటర్లు, అనాథ ఆశ్రమాల్లో ఉంటున్న వారికి దుస్తులు, అన్నదానం చేస్తున్నారు. వీర్నపల్లి మోడల్ పాఠశాలకు రూ.25 వేల ప్రింటర్, గోరుముద్దకు రూ.25వేలు, అడవిపదిరలో విద్యార్థులకు రూ.22 వేలతో దుస్తులు, సీతరామ ఆలయానికి రూ.1.50 లక్షలతో రేకుల షెడ్డు, అన్నదానికి రూ.25 వేలు, మనోకామేశ్వరి ఆలయంలో విగ్రహాల కోసం రూ.40 వేలు, చర్చి కలర్ కోసం రూ.30 వేలు, క్రిస్మస్ పండుగకు దుస్తులు, రూ.25 వేలతో అన్నదానం, బండలింగంపల్లి పాఠశాలలో నీటి వసతి కోసం రూ.75 వేలతో మినరల్ వాటర్ ప్లాంట్, అల్మాస్‌పూర్ పాఠశాలకు రూ.80 వేలతో ప్రొజెక్టర్, రామాలయానికి రూ.30వేలు, తంగళ్లపల్లిలో అనాథ ఆశ్రమంలో రూ.70 వేలతో దుస్తులు, అన్నదానం కోసం ఆర్థిక సహాయం చేశారు.

ఆపద్బాంధవులు

రాయికల్(జగిత్యాల): బతుకుదెరువు కోసం గల్ఫ్‌బాట పడుతున్న గ్రామీణులు ఏజెంట్ల చేతిలో మోసపోయి దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్న తెలుగువారికి బాసటగా నిలుస్తున్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎన్‌ఆర్‌ఐలు. బాధితులకు ఆశ్రయమిచ్చి ఆదుకుంటున్నారు. వివిధ కారణాలతో అక్కడ చనిపోయిన కార్మికుల మృతదేహాలను సొంత ఖర్చులతో స్వగ్రామానికి పంపిస్తూ ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు. జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన సుమారు 2 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలైన దుబాయ్, మస్కట్, ఖతార్, కువైట్ బెహ్రాయిన్‌తోపాటు లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వివిధ కారణాలతో ఇబ్బందులుపడుతున్న కార్మికులకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎన్‌ఆర్‌ఐల సేవల గురించి వారి మాటల్లో..

ఆస్ట్రేలియాలో తెలంగాణవాదం



ఆస్ట్రేలియాలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధి పొందుతున్న కార్మికులంతా కలిసి ఒక టీంగా ఏర్పడ్డాం. ఆస్ట్రేలియాలో ఉన్న ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమంతా కలిసి ఆదుకుంటున్నాం. ఐటీ రంగ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత చొరవతో రాష్ట్రాభివద్ధికి తోడ్పడుతున్నాం.

– కాసర్ల నాగేందర్‌రెడ్డి, ఆస్ట్రేలియా, టీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు

కార్మికులకు భరోసా..



మాది సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్. ఉపాధి నిమిత్తం 2008 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్‌లోని గల్ఫ్ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ 60 మంది సభ్యులతో మొదటగా స్థాపించి కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎంబసీ అధికారులతో మాట్లాడి ఆదుకుంటున్నాం. తెలంగాణ ఆచార సంప్రదాయాలను కాపాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్నాం.

– జువ్వాడి శ్రీనివాసరావు, దుబాయ్

సంప్రదాయాలను కాపాడుతున్నాం..



తెలంగాణ మహిళల పండగైన బతుకమ్మను ఏటా దుబాయ్‌లోని గల్ఫ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో ఈ కార్యక్రమానికి కల్వకుంట్ల కవిత, జెడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌వచ్చి బతుకమ్మ పండుగలో పాలుపంచుకున్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలను ఇక్కడ కాపాడుతున్నాం.

– ఎలిశెట్టి శ్రీదేవి, దుబాయ్

స్వగ్రామాలకు మృతదేహాలు..



యూఏఈలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న కార్మికులకు గల్ఫ్ తెలంగాణ కల్చరల్ వెల్ఫేర్ సభ్యులంఅండగా ఉన్నాం. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు కష్టం వచ్చినా, ఎవరైనా చనిపోయినా వారి మృతదేహాలను ఎంబసీ అధికారులతో మాట్లాడి స్వగ్రామాలకు పంపిస్తున్నాం.

– శ్యాముల్, గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి

లేబర్ క్యాంపుల్లో వైద్య సేవలు



నేను 1994 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్, ఖతార్, ఒమన్ దేశాల్లో కంపెనీ స్థాపించి సుమారు 200 మంది తెలంగాణవాసులకు ఉపాధి కల్పిస్తున్నా. యూఏఈలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న లేబర్ క్యాంపుల్లో ఆరునెలలకోసారి మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నాం.

– ఎలిశెట్టి శ్రీనివాస్‌శర్మ, దుబాయ్ గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి, మంథని

రైతులను దత్తత తీసుకున్నాం



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మర్‌పల్లి గ్రామంలోని సుమారు 20 మంది రైతులకు మా రైతు బాంధవ సంస్థ ద్వారా దత్తత తీసుకుని వారికి వడ్డీలేని రుణాలు అందజేయడంతోపాటు రైతులను ప్రోత్సహిస్తున్నాం.

– బోడ జయరెడ్డి, దుబాయ్

అమెరికాలోని తెలంగాణవారికి అండగా..



ఉపాధి కోసం వచ్చి అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న కార్మికులందరినీ ఒకతాటిపైకి తీసుకురావడం కోసం ఎన్‌ఆర్‌ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరంను 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశాం. అప్పటి నుంచి అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ తెలంగాణ వారికి అండగా ఉంటూ సంక్షేమాలను చూసుకుంటున్నాం.

– కాల్వల విశ్వేశ్వర్‌రెడ్డి, అమెరికా ఎన్‌ఆర్‌ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు



సాక్షి

ఊరికి ఉపకారం..



సింగపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో రాంరెడ్డి

ముస్తాబాద్(సిరిసిల్ల): జన్మనిచ్చిన ఊరుకు ఉపకారం చేయడం ఆయన నైజం. ఆపదలో ఉన్నారంటే ఖండంతరాల్లో ఉన్నా ఆపన్న హస్తం అందించే గొప్ప మానవత వాది. ముస్తాబాద్‌కు చెందిన యెల్ల రాంరెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా సింగపూర్‌లో స్థిరపడ్డారు. సామాజిక సేవతో ఊరికి సాయం చేస్తున్నారు.

- ముస్తాబాద్‌లో వివేకానంద విగ్రహాన్ని, ముచ్చర్లలో సరస్వతీదేవి విగ్రహాన్ని నిర్మించారు.
- 400 మంది చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్‌ట్యాంక్ నిర్మించి దాహార్తి తీర్చారు.
- సింగపూర్, దుబాయ్, మస్కట్ దేశాల్లో ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఎంతో మందికి ఆశ్రయం కల్పించి స్వదేశం చేరేలా అండగా నిలిచారు. ప్రవాస భారతీయుల కష్టాలపై స్పందించే రాంరెడ్డి సేవలను గుర్తించి ఆయనను రెండేళ్ల క్రితం ప్రవాసిమిత్ర అవార్డు వరించింది.
- తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను చాటే బతుకమ్మ పండుగను నాలుగేళ్లుగా సింగపూర్‌లో నిర్వహిస్తున్నారు.
- తల్లిదండ్రులను కోల్పోయిన నేరెళ్ల, జిల్లెల్ల, ముస్తాబాద్, రాచర్ల బోప్పాపూర్‌లోని అనాథలకు ఆర్థికంగా అండగా నిలిచారు.
- తాను చదువుకున్న ముస్తాబాద్ పాఠశాలకు చేయూత నిచ్చారు.

సొంత ఊరి సేవలో...



సైదాపూర్(హుజూరాబాద్): హుజూరాబాద్ మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఆకుల ఓదెలు కుమారుడు శ్యాంబాబు హైదరాబాద్‌లో ఎంబీఏ పూర్తి చేశాడు. డెన్మార్క్‌లో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అక్షరాస్యత, చదువు ఉంటే ఏరంగంలోనైనా అభివృద్ధి చెందొచ్చని విశ్వసించాడు. ఉద్యోగాల కోసం డెన్మార్క్ వెళ్లిన తెలుగువారికి ఉద్యోగాలు ఇప్పించడంతో సహాయం చేస్తున్నాడు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు డెన్మార్క్‌లో ఉన్న తెలుగు వాళ్లను ఏకం చేశాడు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ పథకాలైన హరితహారం, బతుకమ్మ పండుగలను డెన్మార్క్‌లో తెలుగు వారితో కలిసి నిర్వహిస్తున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ అధ్యక్షుడయ్యాడు. సొంత మండలంపై మమకారంతో ఇటీవల మండలంలోని ఆకునూర్ కస్తూరిబాగాంధీ పాఠశాల విద్యార్థులు మనబడి ప్రోగ్రాం చూడడానికి ఎల్‌ఈడీ టీవీ డొనేట్ చేశాడు. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలతోపాటు మరిన్ని పాఠశాలలకు వచ్చే మే నెలలో ఎల్‌ఈడీ టీవీలు అందిస్తానని ప్రకటించాడు.

దూరం...

జ్యోతినగర్: పేద విద్యార్థులక...
ఇండియా మాజీ ఉద్యోగి రాపోల...
చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలంది...
రావు 2009లో రిటైర్ అయ్యారు. అన...
1992లో 12వ తరగతి విద్యనభ్యసించి...
లో ఉన్న 50 మంది వృత్తిరీత్యా వివిధ దే...
లో కొంత ట్రస్టుద్వారా నిర్వహించే సేవా క...
కారంతో కేవీ ఎఫ్‌సీఐ చారిటబుల్ ట్రస్టు ప...
ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు...
స్కూల్ బ్యాగులు అందిస్తున్నారు. గాంధీ...



చదువు నేర్పిన బడి...

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల పట్టణానికి చెంది...
విఠల్ వైద్య విద్య అభ్యసించి 40 ఏళ్ల క్రితమే...
వెళ్లారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టుగా స్థిరపడ్డా...
పబ్బాల సమయంలో అరుదుగానే పట్టణాని...
2014లో తను చదువుకున్న పాఠశాలను సం...
వర్షం నీటి బిందువులు పడుతున్న తరగతిలో...
కుంటున్న పిల్లలను చూసి చలించిపోయారు...

(Dwaraka) https://t.me/telugudailynews

జన్మభూమి సేవలో..

సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాలాల ఇంద్రసేనారెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ తన ఊరిలో ఉండే ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆటస్థలం లేదని రూ.10 లక్షల విలువచేసే 20 గుంటల స్థలాన్ని పాఠశాలకు విరాళంగా ఇచ్చాడు. చుట్టూ ప్రహరీ కూడా సొంత ఖర్చులతో నిర్మించాడు. ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేయించాడు. నెలకు రూ.2,500 వేతనం ఇస్తూ అటెండర్‌ను నియమించాడు. ఏటా విద్యార్థులకు అవసరయ్యే స్టడీ మెటీరియల్ అందిస్తున్నాడు. పాఠశాలకు ఏ అవసరం వచ్చినా వెనుకాడకుండా ఆర్థికసాయం అందిస్తున్నాడు. ఇంద్రసేనారెడ్డి సాయంతోనే పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించగలిగామని, ఆటస్థలం చేకూరిందని హెచ్ఎం స్వప్న తెలిపారు. ఇప్పటి వరకు రూ.15 లక్షల ఆర్థికసాయం చేశారని పేర్కొన్నారు.





దివ్యాంగుల సేవలో ఎన్ఆర్ఐలు

గోదావరిఖని: దివ్యాంగుల సేవలో ప్రవాస భారతీయులు తరిస్తున్నారు. గోదావరిఖనిలోని మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో సేద తీరుతున్న దివ్యాంగులను ఆదుకునేందుకు పలువురు ఎన్ఆర్ఐలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ డైరెక్టర్‌గా వ్యవహరించిన గోపాల్‌రావు కుమారుడు టెల్లా విజయ్ న్యూయార్కులో సాఫ్ట్‌వేర్ కంపెనీని నిర్వహిస్తున్నారు. ఆయన 2001లోనే మనోచైతన్య కేంద్రానికి రూ.9.60 లక్షలతో బస్ కొనివ్వగా, అప్పటి సీఎండీ ఏపీవీఎన్.శర్మ ప్రారంభించారు. అమెరికాలోని చార్లెట్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ కంపెనీకి మేనేజర్‌గా వ్యవహరిస్తున్న డి.పవన్‌కుమార్-వినీత దంపతులు ఈ కేంద్రానికి 2007 నుంచి ఏటా రూ.500 డాలర్లు పంపిస్తున్నారు. పెద్దపల్లి ప్రాంతానికి చెందిన కల్వల విశ్వేశ్వరరెడ్డి వాషింగ్‌టన్‌డీసీలో ఉంటూ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టీడీఎఫ్)కు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అమెరికాలో మనోచైతన్య కేంద్రానికి విరాళాలు ఇచ్చేవారి నుంచి ఎలాంటి పన్నులు విధించకుండా నేరుగా ఆ సొమ్మును ఇక్కడికి పంపిస్తున్నారు. గోదావరిఖనిలో చర్మవ్యాధి డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసి ప్రస్తుతం అమెరికాలోని హరిజోన రాష్ట్రంలో ఉంటున్న డాక్టర్ లక్ష్మి విలసిత మనోచైతన్య కేంద్రంలోని ఓ మానసిక వికలాంగురాలి



వింగర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ రాజు

కోసం నాలుగేళ్లుగా ఏటా రూ.3 వేలు వెచ్చిస్తున్నారు. గోదావరిఖనికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆగమరావు సోదరుడి కుమారుడు డాక్టర్ వినోద్ మిర్యాల మనోచైతన్య కేంద్రానికి ఏటా వెయ్యి డాలర్లు అందిస్తున్నారు. డాక్టర్ వనజారాపోల్ బంధువులు, జాక్సన్ విల్లేలో నివాసముండే డాక్టర్ రాజు సంగం, డాక్టర్ సౌజన్య దంపతులు 2010 నుంచి ఏటా వెయ్యి డాలర్లు ఇవ్వడమే కాకుండా 2011లో వింగర్ వాహనాన్ని బహూకరించారు. అమెరికాలోని ర్యాలీలో నివాసముండే బయ్యపు ప్రవీణ్‌రెడ్డి ఈ కేంద్రానికి 500 డాలర్లు అందజేశారు. ఇలా అమెరికాలోని ప్రవాస భారతీయులు గోదావరిఖని మనోచైతన్య కేంద్రంలోని మానసిక వికలాంగులకు అండగా నిలుస్తున్నారు.

...ద్యకు ...కావొద్దని..

...చదువు భారం కాకూడదని బ్యాంక్ ఆఫ్
...వామన్‌రావు 2010లో కేవీ ఎఫ్‌సీఐ స్టూడెంట్స్
...స్తున్నారు. క్యాషియర్‌గా ఉద్యోగం చేసిన వామన్
...ంతం ఎఫ్‌సీఐ టౌన్‌షిప్ కేంద్రీయ విద్యాలయంలో
...ఉన్నత స్థానంలో ఉన్న వారిని సమీకరించారు. ట్రస్టు
...శాల్లో ఉన్నారు. వీరందరూ ప్రతినెలా తమ సంపాదన
...కార్యక్రమాలకు వెచ్చించేలా ఒప్పించాడు. అందరి అంగీ
...పోసుకుంది. ట్రస్టు ద్వారా ఏటా రూ.లక్ష వెచ్చించి
...నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్,
...పొర్కు పాఠశాలలో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు.



విద్యార్థులకు నోట్‌బుక్కులు అందిస్తున్న వామన్‌రావు

...కి..

...డాక్టర్ కుసుమ
...అమెరికా
...రు. పండుగలు
...కి వచ్చే విఠల్
...దర్శించారు.
...చదువు
... తన ఉన్నతికి

ఊపిరినిచ్చిన పాఠశాల పురోభివృద్ధికి ఏదైనా చేయాలని సంకల్పించారు. వెంటనే రూ.10 లక్షలు పాఠశాల అభివృద్ధికి విరాళం ఇస్తున్నట్లు సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. నిధులు అప్పగించిన వెంటనే ప్రభుత్వ విద్యాశాఖ సదరు పాఠశాలకు విఠల్ తండ్రి స్వర్గీయ కుసుమ రామయ్య పేరు పెట్టేందుకు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటిదాకా జెడ్పీ హైస్కూల్‌గా ఉన్న పాఠశాల కాస్త కుసుమ రామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌గా పునరావిర్భవించింది. ఆ స్ఫూర్తితో తాను జన్మించిన సిరిసిల్ల రుణం తీర్చుకోవాలని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్లాడ్ టు గివ్ పేరుతో స్వచ్ఛంద సంస్థను రిజిస్టర్ చేయించారు. తానే చైర్మన్‌గా పలు సేవలందించాడు. కార్మిక క్షేత్రంలో చనిపోయిన వారి సమీప బంధువులు అంత్యక్రియలకు హాజరయ్యేలోపు మృతదేహాన్ని నిలువ ఉంచే ఫ్రీజర్‌ను రూ.70 వేలతో కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు. చితంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. తాను చదువుకున్న తన పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.50 వేల విలువైన ఫర్నిచర్ అందజేశారు. కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు భోజనానికి ప్లేట్లు, పాఠ్యపుస్తకాలు అందించారు.



పాలేరు నుంచి ప్రవాసుడిగా..



రూ.2 లక్షలతో నిర్మించిన వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం

జగిత్యాల జోన్: మూడు ముద్దల అన్నం తినేందుకు మూడు రోజులు ఎదురుచూసేవాడు. తిండి గింజల కోసం ఏడేళ్ల వయస్సులోనే ఓ రైతు వద్ద పాలేరుగా చేరాడు. అప్పు చేసి దుబాయ్ వెళ్లిన ఆయన నేడు పది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. ఆస్తులు, అంతస్తులు ఏవీ చివరకు వెంటరావని మంచిపనులే ఎల్లకాలం గుర్తుంటాయని నమ్ముతాడు. స్వయంగా తనకు తాను సమాధి నిర్మించుకుని, మృతి చెందిన తర్వాత ఆ సమాధిలో పూడ్చిపెట్టాలని కోరుతున్నాడు జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రవాస తెలంగాణవాసి నక్క ఇంద్రయ్య అలియాస్ జాన్.

పాలేరుగా ప్రస్థానం..

ఏడుగురు అన్నదమ్ములు, అక్కాచెళ్లల్లో ఇంద్రయ్య మూడో వాడు. తల్లి కూలీ పనులకు వెళ్లి, తవ్వడో, మానెడో వడ్లు తెస్తే, ఆ వడ్లను దంచుకుని తినేవారు. అందరికీ అన్నం దొరకక వారానికి రెండు రోజులే భోజనం చేసేవారు. పాఠశాలకు వెళ్లకుండా, దాదాపు 10 ఏళ్లు పాలేరుగా పనిచేశాడు. చినిగిన అంగీలు, మాసిన నెక్కర్లే దిక్కయ్యాయి. తర్వాత అక్కడ, ఇక్కడ అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. 35 ఏళ్లు కార్మికుడిగా పనిచేశాడు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ స్థాయికి ఎదిగి, వ్యాపారం చేయడం మొదలుపెట్టాడు. ఆర్థికంగా ఎదిగి, పది మందికి పని కల్పించేస్థాయికి చేరాడు.

సేవా కార్యక్రమాలు..

పుట్టిన ఊరు తల్లి లాంటిదని భావించే ఇంద్రయ్య గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. గ్రామానికి వెళ్లే రోడ్డు వద్ద రూ.3 లక్షలతో కమాన్ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో రూ.లక్షతో స్టేజీ నిర్మాణం, కంప్యూటర్లు బహూకరించారు. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ప్రమాదవశాత్తు మృతిచెందగా, ఆయన కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం చేసాడు. చదువు రాక దుబాయ్‌లో తాను పడ్డ ఇబ్బందులు పుట్టిన ఊరిలో రాకూడదనే ఉద్దేశంతో గ్రామంలో ఇంగ్లిష్ మీడియం పాఠశాలను స్థాపించి, కొంతమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. జగిత్యాలలోని వాల్మీకి ఆవాసానికి రూ.80 వేల సహాయం, కరీంనగర్‌లోని అంధుల పాఠశాలకు రూ.లక్ష విరాళం, తూర్పు గోదావరి జిల్లాలోని చెక్‌నాట్‌పల్లిలో రూ.10 లక్షలతో వికలాంగులకు ఇళ్ల నిర్మాణం, గ్రామంలో రెండు లక్షలతో రాష్ట్రంలో అతి ఎతైన దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహా ఏర్పాటు, క్రైసవుల కోసం రూ.20 లక్షలతో చర్చి నిర్మాణం, ఓ సంస్థ ఇన్సూరెన్స్ కోసం రూ.50 వేలు అందించారు. తను బతికి ఉండగానే సమాధి నిర్మించుకోవాలని, రెండు గుంటల భూమి స్థలంలో రూ.10 లక్షలతో విశాలమైన సమాధి నిర్మించుకుంటున్నాడు.



ఇంద్రయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ శరత్

(Dwaraka) https://t.me/telugudailynews

అమెరికాలో ఉద్యోగులకు ఫ్రీడమ్..!



మంథని: 'అమెరికాలో ఉద్యోగులకు ఫ్రీడమ్ ఎక్కువగా ఉంటుంది. ప్రతీ ఉద్యోగి బాధ్యతతో పనిచేస్తాడు. వృత్తి పరమైన ప్రాధాన్యత ఇవ్వడంతోనే ఆ దేశం సక్సెస్ అయింది' అని ఎన్ఆర్ఐ గట్టు నరహరి అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఈ పూర్తి చేసి అమెరికాలోని ఒక్లహోమా స్టేట్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదివారు. 30 ఏళ్ల అక్కడి పీఅండ్‌హెచ్ కంపెనీలో(హైడ్రాలిక్ క్రేన్స్)మెకానికల్ ఇంజినీరింగ్ విధులు నిర్వహించారు. 1969 నుంచి 2000 సంవత్సరం వరకు అక్కడి పనిచేసి ఉద్యోగ విరరణ పొందారు. అమెరికాలోని అయోవా స్టేట్ సీడర్ టౌన్‌లో కుటుంభ సభ్యులు ఉంటున్నారు. ఆరు నెలలు మంథనిలో ఉంటారు. ఉద్యోగులకు పనిష్మెంట్ అనేది అమెరికాలో తక్కువగా ఉంటుందన్నారు. అమెరికాలో స్వచ్ఛంద సేవ చేసేవారు ఎక్కువగా ఉంటారని తెలిపారు.



ఆదుకుంటున్నాం



యూఏఈలోని వివిధ ప్రాంతంలో ఉపాధి పొందుతున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన కార్మికులు పడుతున్న బాధలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం. ప్రభుత్వానికి వారధిగా ఉంటూ కార్మికులకు అండదండగా నిలుస్తున్నాం. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో మోసపోయిన కార్మికులను ఆదుకుంటున్నాం.

– కట్కం రవి, దుబాయ్

డెన్మార్క్‌లో మన సంప్రదాయాలు



డెన్మార్క్ దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న తెలంగాణ వాళ్లందరం ఎన్ఆర్ఐ టీఆర్ఎస్ సహకారంతో ఒక సంఘంగా ఏర్పడ్డాం. సభ్యులంతా కలిసి ఎవరికి ఆపదొచ్చినా అండగా ఉంటున్నాం. తెలంగాణ పండుగలను అందరం కలిసి ఘనంగా జరుపుకుంటాం. సంప్రదాయాలను కాపాడుతున్నాం.

– ఆకుల శ్యాం, డెన్మార్క్

ప్రపంచ దేశాల్లో మంథని!

మంథని: ప్రపంచంలోని వివిధ దేశాల్లో మంథనికి చెందిన ఎంతోమంది పలురంగాల్లో సేవలందిస్తున్నారు. 50 ఏళ్ల క్రితమే మంథని వాసులు ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. అగ్రరాజ్యం అమెరికాతోపాటు ఆస్ట్రేలియా, స్విట్జర్‌రాండ్, న్యూజిలాండ్‌లో ఉన్నారు. ఇంటికో ఇంజినీర్... వీధికో డాక్టర్ అన్న చందంగా అనేక మంది వైద్యులు, ఇంజినీర్లతో పాటు ప్రొఫెసర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పలు కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తూ మంథని ఖ్యాతిని చాటుతున్నారు. కొందరు స్వదేశానికి వచ్చి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. మరికొందరు అక్కడే ఉండి మాతృభూమికి సేవ చేస్తున్నారు.



పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్..

మంథని: మంథనికి చెందిన డాక్టర్ అశోక్‌కాచే 44 ఏళ్లుగా అమెరికాలో ఫిజికల్ మెడికల్ రిహబిటేషన్‌లో ఖ్యాతిగాంచిన వైద్యుడిగా సేవలందిస్తున్నాడు. మాతృభూమిపై మమకారంతో కాచే స్కాలర్‌షిప్ పేరుతో 25 ఏళ్లుగా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత నందిస్తున్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో వైద్య విద్యనందించిన అశోక్‌కాచే 1980లో అమెరికాకు వెళ్లాడు. ఒకల్‌హోమాలోని తుల్సా పట్టణంలో సొంతంగా అస్పత్రి నిర్వహిస్తున్నారు. అక్కడి అమ్మాయినే వివాహం చేసుకుని స్థిరపడ్డారు. మంథనిలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు 12 వేల డాలర్లు, తాను చదువుకున్న కాకతీయ మెడికల్ కళాశాలకు 40 వేల యూస్ డాలర్లను విరాళంగా ఇచ్చారు. అంతేగాకుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలల గ్రంథాలయాల ఏర్పాటుకు బ్రెడ్ సంస్థ ద్వారా తోడ్పాడునందిస్తున్నారు.



ప్రపంచస్థాయిలో విద్యనందిస్తున్న ప్రొఫెసర్

మంథనికి చెందిన ఎలిశెట్టి జయమ్మ–రాధాకృష్ణ కుమారుడు మోహన్ ఇంటర్ వరకు మంథనిలోనే చదివాడు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. గోవా ప్రభుత్వ పాలిటెక్నిట్ కళాశాలలో ఉపన్యాసకుడిగా చేరి పరిశోధన కోసం ముంబై ఐఐటీలో చేరాడు. అక్కడే ఎంటెక్ పూర్తి చేసిన అనంతరం 2007లో ఆస్ట్రేలియా వెళ్లాడు. ఆ దేశంలోని మెల్‌బోర్న్ సిటీలో ఉన్న మోనాస్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ కోసం రీసెల్చ్ స్కాలర్‌గా చేరాడు. ప్రపంచంలోని టాప్ 50 యూనివర్సిటీల్లో మోనాస్ ఒకటి. ఈ యూనివర్సిటీలో మోహన్ పరిశోధన అనంతరం ఇక్కడే మైనింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా చేరి ప్రపంచస్థాయిలో విద్యాబోధన చేయడం విశేషం. యూనివర్సిటీకి హోస్టుగా పనిచేస్తుంటారు. అంతేకాకుండా ఇండియా, చైనా, ఆస్ట్రేలియాకు చెందిన ఏడుగురు పీహెచ్‌డీ విద్యార్థులకు భోదన చేస్తున్నారు. మోనాస్ యూనివర్సిటీతోపాటు క్రిస్, అమెరికాలోని ఏలే యూనివర్శిటిలో పరిశోధన చేశారు. మన దేశానికి వచ్చినపుడు పలు యూనివర్సిటీల్లో గెస్ట్ లెక్చర్ ఇస్తారు.

నిరుద్యోగులకు ఉపాధి



నేను ఉపాధి నిమిత్తం 2006లో ఖతార్ వెళ్లాను. నేను పడుతున్న బాధ మరొకరు పడొద్దనే ఉద్దేశంతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా సుమారు వంద మంది నిరుద్యోగులకు ఖతార్‌లో ఉపాధి కల్పిస్తున్నా. నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే నిజమైన సంతృప్తి కలుగుతుంది.

– పంచతి నరేశ్, ఖతార్

అమెరికాలో ఆధ్యాత్మికం ఎక్కువే

- అట్లాంట శివమందిర్ పండితుడు దుద్దిళ్ల సంతోష్‌శర్మ



మంథని: భారతీయ సంస్కృతీసంప్రదాయాలకు ఏమాత్రం తీసిపోకుండా అమెరికాలో ఆధ్యాత్మికం ఎక్కువని అంట్లాంట సిటీ నార్‌క్రాస్ శివమందిర్ పండితుడు దుద్దిళ్ల సంతోష్‌శర్మ తెలిపారు. అట్లాంట నుంచి శనివారం ఆయన 'సాక్షి'తో ఫోన్‌లో మాట్లాడారు. వారంలో ఐదు రోజులపాటు బిజీగా ఉండే ఇక్కడి ప్రజలు శని, ఆదివారాల్లో ఆలయాలకు ఎక్కువగా వస్తారని తెలిపారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఆలయాలకు వస్తారని.. అత్యంత భక్తిశ్రద్ధలతో ఉంటారని వివరించారు. అన్నదానాలు, మహారుద్రయాగం లాంటివి చేస్తారన్నారు. ప్రత్యేక పూజల సమయంలో సంప్రదాయ దుస్తులు ధరిస్తారన్నారు. ప్రధాన పండుగల సమయంలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని అన్ని కాంట్రిబ్యూట్ చేసుకుంటారని తెలిపారు. షిర్డిసాయి దేవాలయం ఉదయం 5 గంటలకే తెరుస్తారని, మిగతా దేవాలయం మాత్రం 9 గంటలకు తెరిచి రాత్రి ఎనిమిది గంటలకు మూసివేస్తారన్నారు.

అమ్మ స్మారకార్థం...



సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ ఆసాని సదర్శన్ రెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. తన తల్లి ఆసాని లక్ష్మి స్మారకార్థం పలు సేవా కార్యక్రమాలు స్వగ్రామంలో చేస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా ఉంటున్నారు. తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఆసాని సదర్శన్‌రెడ్డి ఇదే పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు తనకు చేతనైన ఆ ర్థికసాయం అందిస్తు వస్తున్నారు. టై,బెల్ట్‌లు వితరణతోపాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తున్నారు. ఏటా సుమారు రూ.లక్ష ఖర్చు చేస్తున్నారు.

లండన్‌లో సేవా కార్యక్రమాలు..



లండన్‌లో ఎన్ఆర్ఐ టీఆర్ఎస్‌సెల్‌ను స్థాపించి తెలంగాణఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాం. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతకు సమాచారం అందించి ఉద్యోగం కల్పిస్తున్నాం. లండన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణ వారికి ఆపద వచ్చినప్పుడు మా సంఘం సభ్యులు ముందుండి ఆదుకుంటున్నాం. సంఘ సభ్యులతో కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో పలు పాఠశాలలకు బెంచీలు అందించాం.

– కూర్మాచలం అనిల్,
ఎన్ఆర్ఐ టీఆర్ఎస్‌సెల్ అధ్యక్షుడు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నాన్నా చెప్పవా


రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?



విలియం గ్రే వాల్టర్

రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.


రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి





పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

పూరించండి – జవాబు – Snowfall



వెండితెర



హలో:

శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

ఎంజీపీ: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఎంజీపీ: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

ఎంజీపీ:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

జగిత్యాల: ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు కోసం అందరు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. శనివారం కిడ్జీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం పాఠశాల నుంచి న్యూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జిల్లా ఉమాకాంత్, అన్న, కృష్ణవేణి పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

జగిత్యాల: పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, టీఆర్ఎస్ నాయకులు అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం లోపించిందని అనడం సరికాదని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి వార్డు తిరుగుతూ చెత్తను తొలగిస్తూ ముగ్గులు వేయించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. టీఆర్ఎస్ ఆరోపణలు సరికావన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

‘ఆయుత ధర్మదీక్షకు ఉద్యోగులు తరలిరావాలి’

సారంగాపూర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతు నేడు గజ్వేల్‌లో జరుగుతున్న ఆయుత ధర్మదీక్షకు ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయుడు తరలిరావాలని ఉపాధ్యాయ సంఘ నేతలు పేర్కొన్నారు. మండలంలోని రేచపల్లిలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జే. విజయ్‌కుమార్,బి.నాగరాణి,విజయ్‌కుమార్,రాజేశ్,నరేందర్, శ్రీలత, శోభ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

బీర్‌పూర్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని నిర్వహించే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాకం రవి పిలుపునిచ్చారు.శనివారం మండం కేంద్రంలో ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసేవరకు పోరాటం

మేడిపెల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేవరకు పోరాడుతామని ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు సిరిపురం రాజేష్ అన్నారు. శనివారం మేడిపెల్లి మండల కేంద్రంతో పాటు కల్వకోట, ఒడ్యాడు, వెంకట్రావుపేట, రాగోజీపేట గ్రామాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేశ్వర్, పూర్ణచందర్, బుచ్చయ్య, వైకుంఠం, శ్రీధర్, సంపత్‌కుమార్, ప్రభాకర్, శ్రీనివాస్, ఈశ్వరయ్య, ప్రవీణ్ ఉన్నారు.

‘ దిష్టిబొమ్మ దహనం హేయమైన చర్య’

బీర్‌పూర్: జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మను టీఆర్ఎస్ నాయకులు దహనం చేయడం హేయమైన చర్య అని జెడ్పీటీసీ భూక్య సరళ, వైస్ఎంపీపీ కొండ్ర రాంచందర్‌రెడ్డి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తుంగూర్‌లో జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని ఖండించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ఎర్రచెరువుకు శాశ్వతంగా నీరందించడానికి రోళ్లవాగుకు ప్రత్యేక డీపీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారని తెలపారు. సమావేశంలో ఎంపీటీసీ మసర్తి జమున,ఉపసర్పంచ్ ఆంజనేయులు, గుడిసె జితేందర్, శంకర్ పాల్గొన్నారు.

రేచపల్లి వీఆర్‌వోగా శ్రీలత

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గ్రామ వీఆర్‌వోగా శ్రీలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ వీఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న శ్రీలత రేచపల్లి వీఆర్‌వోగా బదిలీపై వచ్చారు.

స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు

జగిత్యాల: తమ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని, కోర్టులో కేసు ఉన్నా నిర్మాణం చేపడుతున్నారని 6వ వార్డుకు చెందిన మల్లేశం, శ్రీను, రమేశ్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బండారి మల్లేశం, శ్రీను, రమేశ్‌కు ఇంటి పక్కన ఖాళీస్థలం ఉంది. అయితే ఆ స్థలం నాదేనని రాజేశ్వర్ అనే వ్యక్తి అక్రమంగా నిర్మాణం చేపడుతున్నాడని శనివారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే కమిషనర్ స్థలానికి వెళ్లి పరిశీలించి ఈ స్థలంపై కోర్టులో కేసు ఉందని, ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని నోటీసులు జారీ చేశారు.

పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌పోటీలు

జగిత్యాల: పట్టణంలోని మైనార్టీ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌పై పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సూపరింటెండెంట్ మహమూద్ అలీ అఫ్సర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అకాడమీ కో–ఆర్డినేటర్ ఖాజీ మొయినొద్దీన్, ప్రిన్సిపల్ మహేందర్ పాల్గొన్నారు.

నియామకం

మండల విద్యాధికారిగా భీమయ్య



బీర్‌పూర్: మండల నూతన విద్యాధికారిగా కొల్వాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం భీమయ్య నియమితులయ్యారు.శనివారం ఆయన మండలకేంద్రంలో భాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు సారంగాపూర్,బీర్‌పూర్ మండలాలకు ఎంఈవోగా కాంతయ్య ఒకరే విధు లను నిర్వర్తించారు.కాగా నూతన ఎం ఈవో ను పలువురు అభినందించారు.

మాల మహానాడు యువజన సంఘం కార్యవర్గం

జగిత్యాలరూరల్: మండలంలోని ధరూర్‌లో శనివారం మాలమహానాడు యువజన విభాగం గ్రామ కమిటీని ఆటుకుల జాన్సన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కసుక సాయిలు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెల్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ద్యాగల నరేశ్, కోశాధికారిగా రమేశ్‌ను ఎన్నుకున్నారు. మ్యాదరి శ్రీహరి, లక్ష్మీరాజం, గోపి, రవి, రాజలింగం పాల్గొన్నారు.

మహేంద్ర యువజన సంఘం కార్యవర్గం

రాయికల్: మండలంలోని రామాజీపేటలో మహేంద్ర యువజన సంఘం అధ్యక్షుడిగా చిలువేరి గంగాధర్, ఉపాధ్యక్షునిగా రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కోశాధికారిగా సురేశ్ ఎన్నికయ్యారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

రాయికల్: మండలం కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో నువ్వులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో అనిల్ తెలిపారు. రెండు కిలోల సంచి ధరకు రూ.120 ఉన్నట్లు, కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్‌లతో సంప్రదించాలని కోరారు.

పోస్టాఫీస్‌లో డిజిటల్ సేవలు ప్రారంభం

మేడిపెల్లి: మండలంలోని భీమారం పోస్టాఫీస్‌లో శనివారం నుంచి డిజిటల్ సేవలను ప్రారంభించారు. ఇండియా పోస్టాఫీస్ చేపడుతున్న డిజిటల్ లావాదేవీల్లో భాగంగా పోస్టాఫీస్‌లో డిజిటల్ సేవలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లి జమున, సర్పంచ్ ఉత్కం లక్ష్మి, ఉపసర్పంచ్ విద్యాసాగర్‌రావు, ఉత్కం శంకర్, కస్తూరి రాజేశ్వర్ పాల్గొన్నారు.

కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు

జగిత్యాల: వాణిజ్య సంస్థలు, కార్మాగారాలు, ట్రస్ట్‌లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు జగిత్యాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. 2016–17 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన పిల్లలు ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 15 లోపు సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

గ్రామస్తుల ఔదార్యం

రాయికల్: మండలంలోని కుమ్మరిపల్లిలో వొల్లెపు అశోక్ కుమారుడు సాకేత్ అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామంలోని యువజన సంఘం సభ్యులంతా కలిసి శనివారం రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ప్రభుత్వపరంగా బాలుడిని ఆదుకోవాలని కోరారు.

మంజూరు పత్రం అందజేత

జగిత్యాల రూరల్: మండలంలోని ధరూర్‌లో అంబేద్కర్ మాల యువజన సంఘం నూతన భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సీడీపీ నిధులు మంజూరు చేయగా మంజూరు పత్రాన్ని గ్రామ సర్పంచ్ కొలుగూరి జలజ సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శీలం సురేందర్, వార్డు సభ్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రాయికల్: సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుండటంతో శనివారం మండలంలోని భూపతిపూర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తిరుపతి, మహేశ్వర్‌రావు, నర్సారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలి

జగిత్యాల క్రైం: విద్యార్థులు పాఠశాల దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ కలిగి ఉండాలని జగిత్యాల ఏఆర్ డీఎస్పీ ప్రతాప్ అన్నారు. శనివారం జగిత్యాల మండలం కండ్లపల్లి మోడల్‌స్కూల్‌లో పోలీస్ క్యాడెట్ శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు యూనిఫాం క్లాత్, షూస్, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే దేశ రక్షణ, భద్రత, క్రమశిక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ సుధారాణి పాల్గొన్నారు.

కొబ్బరికాయలు,తలనీలాలు మినహా టెండర్లు పూర్తి

బీర్‌పూర్: మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహోత్సవాలు ఈనెల 27వ తేది నుంచి ఫిబ్రవరి 07 వరకు జరగనున్నాయి. వివిధ వస్తువులు అమ్ముకోవడానికి ఆలయ ఆవరణలో అధికారులు శనివారం వేలంపాట నిర్వహించారు.కొబ్బరికాయలకు,తలనీలాలకు సరైన ధర పలకనందున వాటిని వాయిదా వేసినట్లు నవీన్‌కుమార్ తెలిపారు. ఎంపీపీ కొల్ముల శారద,జెడ్పీటీసీ భూక్య సరళ,ఆలయ చైర్మన్ వంగపల్లి చంద్రశేఖర్‌రావు,సర్పంచ్ కోనపల్లి అనిత,ఎంపీటీసీ మసర్తి జమున,ఆలయ ఈవో శ్రీనివాస్,ధర్మకర్తలు పాల్గొన్నారు.

11న మండల సర్వసభ్య సమావేశం

సారంగాపూర్: ఈ నెల 11న మండల సర్వసభ్యసమావేశం గురువారం జరుగుతుందని ఎంపీడీవో పుల్లయ్య తెలిపారు. ఎంపీపీ శారద అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సూచించారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి కి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7-00 గం.ల నుండి రా. 8-00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

జగిత్యాల

బి.ప్రశాంత్, ACO (JGL) . 9010203715

ఎస్.గణేశ్, SR (Jgl-1) . 9618467732

సిహెచ్. శ్రీనివాస్ S.R (JGL-2) . 9494357875

టోల్‌ఫ్రీ నం. 1800 270 1083

(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి
ఆదివారం ।
జనవరి । 7
Portal Updates:
www.sakshieducation.com
➔ TS TRT 2017 SGT Exam: 6 Online Practice Tests
➔ Download GATE 2018 Exam Admit Card now
➔ Current Affairs 2017 PDFs Available on e-store
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..v

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.



6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్టా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం

సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమన్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం

నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషింతుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనస్సై సుఖాన్ని ఇస్తాడు.

2. ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షణంబూని సర్వం సహాజన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(మూలం: భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహా, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోధ్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1.
```
భండన | భీముఁడా | ర్తాజన | బాంధవుఁ
∪ | | | ∪ | ∪ | | | | | ∪ | |
డుజ్వల | బాణతూ | ణకో
∪ | | | ∪ | ∪ | | ∪
```
పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2.
```
ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
∪ ∪ ∪ | | | ∪ | | ∪ | | | | ∪
యుండంగ | హల్గల్గ | వో
∪ ∪ | | ∪ ∪ | | ∪
```
పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.



(Dwaraka) https://t.me/telugudailynews

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

(Dwaraka) https://t.me/telugudailynews

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
   a) 1999 b) 1995
   c) 1991 d) 1987
   e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
   a) New Delhi, India
   b) Beijing, China
   c) Manila, Philippines
   d) Tokyo, Japan
   e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
   a) New Delhi
   b) Chennai c) Hyderabad
   d) Mumbai
   e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
   a) Rajnish Kumar
   b) Uday Kotak
   c) Shikha Sharma
   d) Chanda Kochha
   e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
   a) Central Govt.
   b) Company law Board
   c) High Court
   d) Supreme Court
   e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
   a) NABARD
   b) SEBI c) RBI
   d) Finance Ministry
   e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
   a) Securitization
   b) Factoring c) Forfaiting
   d) Bancassurance
   e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
   a) Limited Liability Partnership
   b) Private Ltd Co.
   c) Proprietorship firm
   d) JHF cannot join as a partner in a firm
   e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
   a) 3 years b) 4 years
   c) 5 years d) 6 years
   e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
    a) Asset Liability Maintenance
    b) Asset Liability Management
    c) Asset Liability Manipulation
    d) Asset Liability Maximization
    e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
    a) Mother b) Legal guardian
    c) Father d) Eldest brother
    e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
    a) CIBIL b) CRISIL
    c) ICRA d) ONICRA
    e) None of the above
13. Bank's Lien is:
    a) General lien b) Particular lien
    c) Contingent lien
    d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
    a) General Insurance Business (Nationalizations) Act, 1972
    b) Insurance Act, 1938
    c) Insurance Amendment Act, 2002
    d) IRDA Act, 1999
    e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
    a) ICICI Bank
    b) Vijaya bank
    c) Central bank
    d) Canara bank
    e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
    a) Subscriber b) State
    c) System d) Source
    e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
    a) 15 days b) 20 days
    c) 30 days d) 45 days
    e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
    a) 1956 b) 1968
    c) 1949 d) 1962
    e) 1971
19. What is the full form of 'MAT'?
    a) Maximum Alternate Tax
    b) Minimum Alternate Tax
    c) Maximum Alternate Time
    d) Minimum Alternate Time
    e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
    a) RBI b) NABARD
    c) SIDBI d) SEBI
    e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
    a) Bank for International Settlements Committee
    b) Banking Regulation Committee
    c) Financial Stability Board
    d) Global Financial System
    e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
    a) IBA b) NABARD
    c) RBI d) SIDBI
    e) RIDF
25. What is 'fiat money'?
    a) The currency backed by Government Guarantee
    b) The currency backed by tangible assets
    c) The currency backed by gold reserves
    d) The currency backed by budgetary support
    e) None of the above
26. Where is the head office of SMERA?
    a) Chennai b) Gurugram
    c) New Delhi d) Mumbai
    e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
    a) Product Control
    b) Product Enhancement
    c) Product Enrichment
    d) Product Marketing
    e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
    a) It can be issued as a standalone facility
    b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
    c) CPs can be underwritten by a bank
    d) It can be issued for a minimum period of 7 days
    e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
    a) Fixed Deposit Account
    b) Savings Bank Account
    c) Recurring Account
    d) Demat Account
    e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
    a) Bear Market
    b) Bull Market c) Pig Market
    d) High Market
    e) None of the above
31. Currency swap is an instrument to manage:
    a) Interest Rate Risk
    b) Currency Risk
    c) Cash flows in different currencies
    d) All of the Above
    e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
    a) 5 digits b) 10 digits
    c) 11 digits d) 7 digits
    e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
    a) FIU b) DRI c) SEBI
    d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
    a) 5 years b) 10 years
    c) 15 years d) 20 years
    e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
    a) Canara bank
    b) Punjab National Bank
    c) ICICI Bank-Robotic locker facility
    d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
    a) 1 month b) 3 months
    c) 6 months d) 9 months
    e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
    a) Vidya Lakshmi
    b) Vidya Saraswathi
    c) Graduate Loan
    d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
    a) August 2003 b) August 1991
    c) August 1989 d) August 1999
    e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
    a) Bind the financer to obey the guidelines of the regulator
    b) Keep the financer with adequate capital
    c) Make necessary provisions as applicable
    d) Only a & b
    e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find
GENERAL ESSAYS, GENERAL KNOWLEDGE AND JOBS
www.sakshieducation.com

రబీ పంట రుణాలు ఎప్పుడిస్తారు?

- వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గోపు ప్రేమ్‌కుమార్

కథలాపూర్(వేములవాడ): రబీ సీజన్ ప్రారంభమైంది.. రైతులకు పంట రుణాలు ఇంకెప్పుడిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గోపు ప్రేమ్‌కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో సరిగా పంటలు పండక రైతులకు ఆర్థికంగా నష్టం వచ్చిందని, రబీ సీజన్‌కు సంబంధించిన పంట రుణాలు అందించడంలో జాప్యం చేయడం దారుణమన్నారు. ఏ సీజన్ ఏ నెలలో ప్రారంభమవుతుందో, రైతుల పరిస్థితి ఏమిటో, సాగును ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితుల్లో పాలకులు ఉన్నారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం గురించి ఆలోచించని ప్రభుత్వాలకు మనుగడ ఉండదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారమందించాలని డిమా ండ్ చేశారు. లేకయెడల రైతులతో కలిసి ఆం దోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ స మావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు ఆరె గంగరా జం, నాయకులు కిషన్, గోపాల్, హరిప్రసా ద్, సంపత్, కల్యాణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



చన్నీటి స్నానాలు

కోరుట్లటౌన్: స్వెట్టర్.. నెత్తికి టోపీ..చేతులకు గ్లౌసులు లేనిదే బయటకు రావడం లేదు జనం. చలిపులికి గజగజ వణుకుతున్నారు. ఏ మాత్రం చలి శరీరాన్ని తాకినా వెంటనే మంటల వద్ద చేరిపోతున్నారు. అయితే కోరుట్ల మండలం గురుకుల విద్యాలయంలో ఉదయమే చిన్నారులు ఆరుబయట చన్నీటి స్నానాలు చేస్తున్నారు. చలిని సైతం లెక్కచేయడం లేదు.

స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యంగా జోరుగా ప్రచారం..!

కోరుట్లలో మైకులతో..

- పాఠశాలలు, కళాశాలల్లో యాప్‌లతో..
- వార్డుల్లో ర్యాలీ, అవగాహన సమావేశాలు
- ఈ నెల 8, 9 తేదీల్లో కేంద్ర పరిశీలకులు రాక



మాట్లాడుతున్న కమిషనర్ వాణిరెడ్డి

కోరుట్లటౌన్: స్వచ్ఛ కోరుట్ల లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. పనుల తీరును తెలుసుకునేందుకు కేంద్ర పరిశీలకులు ఈ నెల 8, 9 తేదీల్లో కోరుట్లకు రానున్నారు. ఈ నేపథ్యంలో కోరుట్లను చెత్త, ప్లాస్టిక్ రహిత మున్సిపాల్టీగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చైర్మన్ శీలం వేణు, కౌన్సిలర్లు, కమిషనర్, మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

ర్యాలీలు, చెత్త కుండీలు ఏర్పాటు

పట్టణంలోని 31 వార్డుల్లో ప్రతిరోజు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా తడికి ఆకుపచ్చ, పొడికి నీలి రంగు డబ్బాలు వాడాలని చెబుతున్నారు. ఆసుపత్రులు, పరిశ్రమలు హానికరమైన వ్యర్థ పదార్థాలను ఎరుపు రంగు డబ్బాల్లో వేసి, మున్సిపల్ వాహనాల్లో వేయాలని ప్రచారం చేస్తూ, చెత్తను సేకరిస్తున్నారు.

కోరుట్ల యాప్ ప్రచారం

పట్టణంలో ఎక్కడైనా చెత్త , ఇతర సమస్యలు ఉంటే కోరుట్ల మున్సిపాల్టీ బడ్డీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆటోల్లో ప్రచారం మొదలుపెట్టారు. విద్యార్థులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ వాడొద్దని, జూట్ బ్యాగ్‌లు, బట్ట సంచులతో కూరగాయల మార్కెట్‌లకు వెళ్ళాలని సూచిస్తున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మేడిపెల్లి(వేములవాడ): ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని పీసీసీ కార్య నిర్వాహక సభ్యుడు ఏనుగు మనోహర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మేడిపెల్లిలో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడారు. మోత్కురావుపేట నుంచి చందుర్తి రోడ్డు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడితే రాజకీయాలు చేస్తున్నారన్న నాయకులు పనులు ప్రారంభించి నెల గడుస్తున్నా తట్టెడు మట్టిని కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. రోడ్డు ప్రారంభించడంతోపాటు కలిగోటలోని సూరమ్మ చెరువు పనులు ప్రారంభించాలని కోరారు. చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ శంకర్, లచ్చానాయక్, విజయ్, పుల్లూరి దేవయ్య, దర్శనాల లక్ష్మినర్సయ్య, నర్సయ్య, రజాక్, గోపి, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

వివాహితపై లైంగిక దాడికి యత్నించిన ఇద్దరిపై కేసు

కథలాపూర్(వేములవాడ): మండలంలోని తక్కళ్లపెల్లిలో ఓ వివాహితపై లైంగికదాడికి యత్నించిన అదే గ్రామానికి చెందిన మిట్టపెల్లి లక్ష్మారెడ్డి, మిట్టపెల్లి జైపాల్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జాన్‌రెడ్డి తెలిపారు. వివాహితకు ఫోన్‌చేసి అసభ్యకరంగా మాట్లాడడంతోపాటు శుక్రవారం రాత్రి ఇంట్లోకి చొరబడి లైంగికదాడికి యత్నించారు. బాధితురాలు శని వారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆదర్శం రేచపల్లి వ్యవసాయం

డ్రిప్‌ద్వారా పంటలు సాగు

- దిగుబడులు పెరిగాయంటున్న రైతులు..
- జీఎస్‌టీతో భారీగా పెరిగిన పరికరాల ధరలు

సారంగాపూర్(జగిత్యాల): సారంగాపూర్ మండలంలో అతిపెద్ద గ్రామం రేచపల్లి. గ్రామ జనాభా 5,175. 80 శాతం వ్యవసాయ కుటుంబాలే. చెరువులు, కుంటలతో పాటు, ఎస్సారెస్పీ నీరు, వ్యవసాయ బావులకు పంపుసెట్లను ఏర్పాటు చేసి పంటలకు సాగునీరందిస్తున్నారు. డ్రిప్ పద్ధతిద్వారా పలు రకా ల పంటల్లో అధిక దిగుబడులు సాధిస్తున్నారు.



రేచపల్లిలో డ్రిప్ ఏర్పాటు చేసుకుంటున్న రైతు

వివిధ రకాల పంటల్లో డ్రిప్ ఏర్పాటు

కూరగాయలు, పెసర, వేరుశనగ, బబ్బెర(అలసంద), మొక్కజొన్న, మిర్చి, పసుపు, పత్తి, మామిడి తదితర పంటల్లో డ్రిప్ ఏర్పాటు చేసి, పంటలు పండిస్తున్నారు. డ్రిప్ ద్వారా ఎరువులు అందించడం, నీటి యాజమాన్యం నిర్వహించడంతో పని తక్కువ, ఖర్చులు తక్కువా, ఎక్కువ దిగుబడులని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆశ్చర్యపరచిన దిగుబడులు

జగన్ సాధించిన దిగుబడులు తోటి రైతులను ఆశ్చర్యపరచాయి. డ్రిప్ ఏర్పాటు దండగా, అన్న రైతులే తమ పంటలో ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. 320 మంది రైతులు వెయ్యి ఎకరాల్లో డ్రిప్ విధానంతో పంటలు సాగు చేస్తున్నారు.

జీఎస్‌టీతో భారం

వైఎస్ హయాంలో ఎస్సీ, ఎస్టీ రైతులు 100 శాతం, ఇతర కులాలవారు 90 శాతం రాయితీపై అంటే ఎకరాకు రూ.6,100 ఖర్చు అయ్యేవి. ప్రస్తుతం జీఎస్‌టీ కారణంగా ఎస్సీ, ఎస్టీ రైతులు కూడ రూ. 6,100 చెల్లించాల్సి వస్తుంది. పెనుభారం పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రిప్ ఏర్పాటుపై వెనక్కి తగ్గారు.

వైఎస్ హయాంలో మొదలైన డ్రిప్ పద్ధతి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ మొదటి సారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100, ఇతరులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ ఏర్పాటుకు అనుమతించారు. రేచపల్లికి చెందిన రైతు ఎడమల జగన్‌రెడ్డి పసుపు, పత్తి పంటలకు డ్రిప్‌ను ఏర్పాటు చేశాడు. చాల మంది రైతులు మంచి ఫలితాలివ్వవని కొట్టిపారేశారు. అయినా మూడెకరాల్లో వేసిన పత్తి, పసుపు పంటలకు డ్రిప్ ద్వారా నీరు, రసాయనిక ఎరువులు అందించాడు. ఎకరంన్నర విస్తీర్ణంలో 100 కడాయిల పసుపు పండేది. డ్రిప్ ఏర్పాటు ద్వారా 210 కడాయిల దిగుబడి వచ్చింది. ఎకరంన్నర విస్తీర్ణంలో పత్తి 18 క్వింటాళ్ల దిగుబడి రాగ, డ్రిప్ ద్వారా 30 క్వింటాళ్ల దిగుబడి సాధించాడు.

గణనీయమైన దిగుబడులు



డ్రిప్ ద్వారా సాగుచేయడంతో రెండింతల దిగుబడులు వస్తున్నాయి. పత్తి, మొక్కజొన్న, పసుపు ఏ పంట తీసుకున్నా దిగుబడులు పెరుగుతున్నాయి. డ్రిప్ పరికరాలపై జీఎస్టీ ఎత్తివేయాలి.

- ఎడమల జగన్‌రెడ్డి, రేచపల్లి

ప్రభుత్వం ప్రోత్సహించాలి



డ్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహించాలి. నేను డ్రిప్‌ద్వారా పత్తి పంటను సాగుచేశాను. గతేడాదికంటే ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

- మేడిపల్లి దేవారెడ్డి, రేచపల్లి

డీలర్లను ఆదుకోండి

- ముఖ్యమంత్రికి జీవన్‌రెడ్డి లేఖ



జీవన్‌రెడ్డి

జగిత్యాలజోన్: గ్రామీణ, పట్టణ ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేస్తున్న రేషన్‌డీలర్లను ఆదుకోవాలని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శనివారం బహిరంగ లేఖ రాశారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడారు. డీలర్లు క్వింటాల్‌కు రూ.67 వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రతి క్వింటాల్ నిత్యావసర వస్తువులపై కేంద్రం రూ.35, రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కమీషన్ రేషన్‌డీలర్లకు రావాల్సి ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 మాత్రమే చెల్లిస్తుందన్నారు. బయోమెట్రిక్ నిర్వహణ భారం క్వింటాల్‌కు రూ.17 చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదన్నారు. ఇలా డీలర్లు క్వింటాల్‌కు రూ.87కు బదులు రూ.20 మాత్రమే పొందుతూ రూ.67 నష్టపోతున్నారన్నారు. ప్రతి క్వింటాల్‌కు 2 నుంచి 4 కిలోల వరకు తరుగు వస్తుందని పేర్కొన్నారు. కమీషన్ పెంపు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అన్ని గోదాంలలో వే బ్రిడ్జిలు నిర్మించాలని, కమీషన్ మొత్తం ఇప్పించాలని కోరారు. ఈ లేఖ ప్రతులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ తోపాటు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌కు పంపించనున్నట్లు తెలిపారు.

అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి సుగంధిని

జగిత్యాల రూరల్: ప్రజలు అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సుగంధిని అన్నారు. శనివారం జగిత్యాల మండలం మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు రొమ్ము, గర్భసంచికి సంబంధించిన వ్యాధులపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులపై నిర్లక్ష్యం చేయకూడదని, వీటిని ప్రారంభ దశలోనే మందులతో అరికట్టవచ్చన్నారు. అనంతరం రక్త క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జైపాల్‌రెడ్డి, వైద్యులు షమియోద్దీన్, శ్రీనివాస్, సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ శ్రీరాముల గంగాధర్ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

నేత్రపర్వం గణపతి కల్యాణం




కోరుట్లటౌన్: కోరుట్లలోని స్వయంభూ సిద్ధి వినాయక ఆలయంలో కళ్యాణోత్సవం శుక్రవారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. ముందుగా గణపతికి అభిషేకం చేశారు. ఆలయ ఆవరణలో సిద్ధి, బుద్ది సహిత గణపతి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు రాముశర్మ, వినయ్‌శర్మ సంకటహర గణపతి కథను చెప్పి, వేదమంత్రాల సాక్షిగా కళ్యాణోత్సవం నిర్వహించారు.

మమతల తల్లి



తల్లి మనస్సు అంటే ఇదేనేమో. తన ఆకలి తీర్చుకుంటూనే.. మరో వైపు తన పిల్లల కడుపు సైతం నింపుతుంది. ఈ దృశ్యం మేడిపల్లి మండలం ఈదులలింగంపేట లోని చెరువు సమీపంలో చోటు చేసుకుంది.

\- జగిత్యాలటౌన్

బోటులో షికారు



వెల్గటూర్ మండలం కోటిలింగాలలో శనివారం బోటు ప్రారంభించిన అనంతరం మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కలెక్టర్ శరత్ తదితరులు షికారు చేశారు. బోటు ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. పలువురు బోటులో ఎక్కి గోదావరి నీటిలో షికారు చేశారు. స్పీడ్ బోటులో సరదాగా గడిపారు. యువతులు సెల్ఫీలు దిగారు.

\- జగిత్యాల ఫొటోగ్రాఫర్




మంత్రికి పూర్ణకుంభం స్వాగతం పలుకుతున్న అర్చకులు, బోటులో పర్యాటకులు



బోనాలతో వస్తున్న మహిళలు



సెల్ఫీలతో యువతుల సందడి



బోటులో పర్యాటకులు



సమావేశానికి హాజరైన జనం

కొండగట్టులో భక్తులరద్దీ




కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు అంజన్న సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. ముందుగా కోనేరులో స్నానాలాచరించిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. దాదాపు 15వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఈవో అమరేందర్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, శ్రీనివాస్‌శర్మ, జెమిని శ్రీనివాస్ పరిశీలించారు.

మా కొడుకును బతికించండి

- ఆడిపాడే వయస్సులో మంచానికే పరిమితం
- ఆదుకోవాలని వేడుకోలు



కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న సాకేత్, పక్కన తల్లిదండ్రులు

రాయికల్(జగిత్యాల): అప్పటి వరకు ఆడుతూ..పాడుతూ తిరిగిన కొడుకు కదలకుండా మంచానికే పరిమితం కావడంతో ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం. వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత సరిపోక..తమ కొడుకును బతికించండ్రీ అని వేడుకుంటున్నారు. రాయికల్ మండలం కుమ్మరిపల్లికి చెందిన వొల్లాల అశోక్, రమ్య దంపతులకు సాకేత్(5) సంతానం. అందరితోపాటు పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చేవాడు. ఆరునెలల క్రితం సాకేత్ రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో నడవలేకపోతున్నాడు. వైద్యంకోసం జగిత్యాల, హైదరాబాద్‌లోని ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో తమ కొడుకును బతికించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాలుడి పరిస్థితి రోజురోజుకు విషమిస్తోంది. రక్తకణాలు తగ్గిపోవడంతో మూడు రోజుల క్రితం కరీంనగర్‌లోని ప్రతిమ ఆస్పత్రిలో చేర్చారు. పరిస్థితి విషమంగా ఉందని, దాతలు స్పందించి ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటున్నారు. సాయం చేసేవారు 7032156047, 9440078781లో సంప్రదించాలని కోరారు.

పదికి ప్రత్యేక పరీక్షలు

- జనవరి 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు
- డీసీఈబీ నుంచి ప్రశ్నపత్రాల సరఫరా

కోరుట్లటౌన్: 2017–18 విద్యాసంవత్సరంలో పదోతరగతి ఫలితాల్లో అగ్రస్థానమే లక్ష్యంగా జగిత్యాల జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్‌స్కూల్, ఆశ్రమ, గిరిజనాశ్రమ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక పరీక్షల్లోని ఫలితాల ఆధారంగా వెనుకబడ్డ విద్యార్థులపై పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టనున్నారు. దీని ద్వారా విద్యార్థులు పూర్తిస్థాయిలో పరీక్షలకు సిద్ధమవుతారని అధికారులు భావిస్తున్నారు.



కోరుట్ల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు

జనవరి 20 నుంచి ప్రత్యేక పరీక్షలు

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు డీసీఈబీ ప్రశ్నపత్రాలు సరఫరా చేయనుంది. వీటి ఫలితాల ఆధారంగా విద్యార్థులను సిద్ధం చేయనున్నారు. ప్రీఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి 14 నుంచి ప్రారంభమయ్యేలోపు వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక, ప్రీఫైనల్ పరీక్షలతో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఈ నేపథ్యంలో మార్చి 15 నుంచి జరిగే బోర్డు పరీక్షల్లో వందశాతం ఫలితాలు లక్ష్యంగా కలెక్టర్ శరత్‌చంద్ర, డీఈవో వెంకటేశ్వర్లు పట్టుదలతో ఉన్నారు. ప్రత్యేక పదిపరీక్షలు నిర్వహించే విషయాన్ని కోరుట్ల విద్యాధికారి గంగుల నరేశం నిర్ధారించారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

(Dwaraka) https://t.me/telugudailynews



ఏడుమోటలపల్లి(పెగడపల్లి): మండంలోని ఏడుమోటలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వంటశాల మరమ్మతుకు నోచుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పం దించి వంటశాలకు మరమ్మతు చేయించి వినియోగంలోకి వచ్చే ఏర్పాట్లుచూడాలని నిర్వాహకులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

గొర్రెపిల్లొచ్చింది

గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధికి బాటలు

పెగడపల్లి: గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. దీంతో గొర్రెలు వచ్చి రాగానే కొన్నింటికి పిల్లలు పుట్టడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో దాదాపు 90 శాతం లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పూర్తయింది. అందించిన గొర్రెలకు పిల్లలు పుట్టివాటి సంఖ్య పెరుగుతుండడంతో లబ్ధిదారుల కళ్లలో ఆనందం వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో గొర్రెల పంపిణీతో చేకూరే లాభాలపై 'సాక్షి'కథనం...



మండలంలోని 26 గ్రామాల్లో మొత్తం 1677 యూనిట్లకు మొదటి విడతలో 894 మందికి యూనిట్లు అందించాల్సి ఉంది. ఇందులో నుంచి 809 మందికి యూనిట్లు 16,180 గొర్రెలు పంపిణీ చేశారు. ఇంకా 85 యూనిట్లు అందిస్తే మొదటి విడత పూర్తయినట్లే. ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలతో పాటు 1పొట్టేలు అందించారు. అందించిన వాటిలో కొన్ని గొర్రెలకు పిల్లలు పుట్టడంతో గొర్రె పిల్లలతో సందడిగా నెలకొంది. ఇప్పటి వరకు అందించిన యూనిట్లలో సూమారు 3500 గొర్రె పిల్లలు పుట్టినట్లు పశువైద్యాధికారి విక్రమ్ తెలిపారు. రాయితీ గొర్రెలు అందించడంతో తమ వృత్తిని కాపాడుకోవడంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో ఉపకరిస్తుందని గొల్ల, కుర్మలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలా రెండు, మూడేళ్లలో మంచి లాభాలను పొందే ఆస్కారం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

ఆర్థికంగా ఎదిగేందుకు..

కొంతమంది యాదవులకు మొదట్లో వాటిని పెంచడంలో పూర్తి అనుభవం లేక పోవడంతో పాటు వర్షాల కారణంగా తీవ్రమైన రోగాలు రావడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రస్తుతం వ్యాధులు తగ్గుముఖం పట్టడంతో పాటు లబ్ధిదారులు పొందిన ప్రతి యూనిట్‌లో ఆరునుంచి 8 గొర్రె పిల్లలు దర్శనమిస్తున్నాయి.

ప్రభుత్వం భరోసానిచ్చింది



చాలా ఏళ్లక్రితం నుంచి సొంతంగా గొర్రెలు కొనుగోలుచేసి ఉపాధి పొందాలని ఉంది. అయితే ఆర్థిక స్థోమత లేక కొనుగోలు లేక ఇతరులకు జీతాలు ఉండాల్సి వచ్చింది. కొన్నాళ్లు స్థానికంగా పనిలేక దేశంపోయి వచ్చినా. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పథకంతో చాలా ఆనందంగా ఉంది. గొర్రెలు వచ్చి రెండు నెలలు కూడా కాలేదు. ఆరు గొర్రె పిల్లలు పుట్టాయి. మరో ఆరునెలల్లో రెండింతలు అయ్యే అవకాశముంది.

– బైర రాజయ్య లబ్ధిదారుడు, పెగడపల్లి

సంతోషంగా ఉంది



ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పథకంతో మా కుటుంబానికి ఎంతో మేలు చేకూరనుంది. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఉపాధి లేక పోవడంతో పనులు అంతంత మాత్రంగానే ఉండటంతో ఒక్కోసారి ఇంటి వద్దే ఉండాల్సి వచ్చేది. ఇక్కడ పనిలేక పోవడంతో కొద్ది రోజులు ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాల్సి వచ్చింది. ప్రభుత్వం రాయితీపై ఇచ్చిన గొర్రెలతో ఉపాధి లభించనుంది. ఇప్పుడు 5 గొర్రె పిల్లలు పుట్టడంతో ఎంతో సంతోషంగా ఉంది.

– తోడేటి లక్ష్మణ్, లబ్ధిదారుడు, పెగడపల్లి

పర్యవేక్షణతో మేలైన లాభం



గొర్రెల పెంపకంలో కొన్ని నియమ,నిబంధనలు పాటిస్తే మంచి ఆదాయం వస్తుంది. ప్రధానంగా సీజనల్ వ్యాధులను గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వైద్యుల సలహాలు, సూచనలతో వైద్యం అందిస్తే మరణాలను తగ్గించవచ్చు. దీంతో నష్టాలు దరిచేరవు. పాకలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వాటికి గాలి తగిలేలా పాకలు వేసుకుంటే నష్టాలు రాకుండా చూసుకోవచ్చు.

– విక్రమ్ పశువైద్యాధికారి

న్యూస్ బాక్స్

పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

పెగడపల్లి: గ్రామాల్లో పేరుకున్న ఇంటి, నల్లానీటి పన్నుల వసూళ్లు, డంపింగ్ యార్డుల నిర్మాణాలను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందిని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ఆదేశించారు. మండల పరిషత్‌లో శనివారం వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా పేరుకున్న పన్నుల వివరాలు, డంపింగ్ యార్డుల నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. 2017–18 ఆర్థిక సంవత్సరంలో పన్నుల రూపేణా రూ,18,77లక్షలు వసూల చేయాల్సి ఉందని, ఇందులో నుంచి 50 శాతం మాత్రమే వసూలు చేశారన్నారు. అన్ని గ్రామాల్లో ఈనెల 26 లోపు డంపింగ్‌యార్డులు, వంట గదుల నిర్మాణాలను పూర్తి చేయించాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఉపాధిహామీలో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ జయశీల, ఏపీవో వేణు, ఈసీ రమాపతి, టీఏలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

పెగడపల్లి: కామారెడ్డి జిల్లా పిట్టం మండలం కారెగాంలో వీఆర్‌ఏ బోయిని సాయిల్‌పై ఇసుక ట్రాక్టర్ ఎక్కించి కిరాతకంగా హత్యచేసిన ఇసుక మాఫియాను కఠినంగా శిక్షించాలని టీడీపీ మండలాధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో శనివారం నాయకులతో కలిసి మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక డ్యూటీలను వేస్తున్నారని సాయిలు హత్యా ఘటనపై రెవెన్యూ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలన్నారు. ఇసుక అక్రమ దందాను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని దీన్ని అడ్డుకుంటున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాజన్నసిరిసిల్ల ఇసుక లారీ ఢీకొట్టి వ్యక్తి మరణిస్తే దాన్ని అడ్డుకున్న వ్యక్తులను చిత్రహింసలు పెట్టిన ఘటన మరిచిపోక ముందే మరో ఘటప పునరావృతం కావడంపై ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇసుక అ క్రమ దందాలన్నింటిని అరికట్టి నేరస్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. పొనగంటి రాజయ్య, బొమ్మెన స్వామి, గొలపల్లి నాగరాజు, కుందేళ్ల ముని, బోగ భూమయ్య పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన




జైపూర్ ఫాంలో ఆధునిక వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

ధర్మపురి: విద్యతో పాటు వ్యవసాయంపై రాణించేందుకు ఆధునిక వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని మగ్గిడి ఆదర్శపాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వృత్తి విద్యాకోర్సులో భాగంగా పాఠశాలల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్ బుచ్చయ్య ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ వ్యవసాయ ఫాంను సందర్శించారు. ఓ రైతు పండించే నూతన వంగడాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రైతు సుమారు పదేకరాల్లో ఆధునిక పద్ధతుల్లో పండించిన వివిధ రకాల పంటలు, తోటలను పరిశీలించి వాటిపై అవగాహన పెంచుకున్నారు. విద్యార్థులకు వృత్తి విద్యాకోర్సులు ఎంతో ఉపయోగపడతాయని, ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక నిరాశకు గురికాకుండా ప్రభుత్వం వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రైతు కోరాడు.

లోకల్ వాయిస్

పాత పెన్షన్ విధానం కల్పించాలి



పెగడపల్లి: ఉద్యోగులకు సీపీఎస్ విధానంతో చాలా ఇబ్బంలు ఎదురవుతున్నాయి. కనీసం ఆధార్ లింక్ చేసేందుకు వెళ్లిన సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పాత పెన్షన్ విధానం తో పాటు ఆధార్‌లింక్ అనుసంధానంచేసి ఖాతానంబర్లతో గతంలో మాదిరిగా పెన్షన్ విధానం కొనసాగించాలి.

– గడ్డం శ్రీనివాస్ ఎంపీపీ జూనియర్ అసిస్టెంట్, పెగడపల్లి

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.

9000308905

(Dwaraka) https://t.me/telugudailynews





హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీప: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

విరాళాల సేకరణ

పెగడపల్లి: మండలంలోని బతికపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అవసరమయ్యే నిధుల కోసం ఉపాధ్యాయులు శనివారం పలువురు గ్రామస్తుల నుంచి విరాళాలు సేకరించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు పదో తరగతి విద్యార్థులకు ఉ దయం, సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వీరికి ఆల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఉపాధ్యాయులు గ్రామస్తుల నుంచి రూ. 5,600 విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణహరి, హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, సర్పంచ్ విమల, ఉప సర్పంచ్ మాధవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్పాహారానికి ఆర్థిక సాయం

గొల్లపల్లి: మండలంలోని 12 ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం అల్పాహారానికి అవసరమైన ఆర్థిక చేయూతనివ్వడానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు తనవంతుగా ఒక్కోపాఠశాలకు రూ.5వేలు చొప్పున మొత్తం రూ. 60వేలు విరాళంగా అందించారు.

నేడు ముగ్గుల పోటీలు

ధర్మపురి: సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ధర్మపురి వాసవీ సేవాదళ్ అధ్యక్షుడు ముత్యపు రమేశ్ తెలిపారు. మండలంలోని దమ్మన్నపేటలో ఆదివారం సంతూర్ సోప్ వారి ఆధ్వర్యంలో వాసవీసేవాదళ్ నేతృత్వంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సుమారు రూ.20 వేల విలువైన బహుమతులను అందిస్తున్నామని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సృజనాత్మకతను పెంచుకోవాలి



విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న అధికారులు, నాయకులు



డ్యాన్స్‌చేస్తున్న విద్యార్థినులు

గొల్లపల్లి: విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మల్లన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన 'ఓనమాలు' కార్యక్రమానికి కటారి, డీఈవో వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలును వెలికి తీసేందుకు మన ఊరు ఫౌండేషన్ బాధ్యులు వెల్మ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓనమాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన..

కార్యక్రమంలో భాగంగా పదోతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సైన్స్‌ఫేర్, డ్రామా, ఊహాలోకం, వ్యాసరచన, ఉపన్యాసం, గ్రూప్‌డాన్స్, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించారు. గా విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. పదో తరగతి విద్యార్థులు ప్రదర్శించిన గిరిజన నృత్యరూపకం, జాతీయ గేయాలకు సంబంధించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సైన్స్‌ఫేర్‌లో విద్యార్థులు చేసిన అనేక ఎగ్జిబిట్‌లు సందర్శకులను ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో ఎంఈవో జమునాదేవీ, డీఈవో వెంకటేశ్వర్లు, సర్పంచ్ బీమ సంతోశ్, ఎంపీటీసీ బీమ సత్తయ్య, సిద్దెంకి మల్లయ్య, ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వ, జెడ్పీటీసీ గోస్కుల శైలజ, వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణరెడ్డి, సర్పంచ్‌లు గోలి లక్ష్మీ, బాలభక్తుల అనిత, ఎక్కలదేవీ లతా, బొల్లం రమా, తహసీల్దార్ సుమా చౌదరి, ఎంపీడీవో నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంపొందించాలి



పరిశీలిస్తున్న మైనార్టీ విజిలెన్స్ అధికారులు

ధర్మపురి: విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంపొందించాలని మైనార్టీ వెల్ఫేర్ విజిలెన్స్ టీం అధికారి నసీం హైమద్ అన్నారు. మండలంలోని మగ్గిడి మైనార్టీ పాఠశాలను శనివారం విజిలెన్స్ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో భోజన వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను తాగునీటి వసతులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రతిరోజు విద్యార్థులను ఇంగ్లిష్‌లో మాట్లాడించాలన్నారు. అంతకుముందు విద్యార్థులకు అందించే భోజనం, భోజనశాలను, వంట గదులను కూరగాయలు, వంట సామగ్రిని పరిశీలించి అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సభ్యులు మసూద్ అలీ, జిల్లా అకాడమిక్ కో– ఆర్డినేటర్ రాజు, ప్రిన్సిపాల్ స్తంభంకాడి మోహన్, వార్డెన్ శభాన సుల్తానా, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి



శిక్షణలో పాల్గొన్న వీవోఏలు

పెగడపల్లి: స్వశక్తి సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఐకేపీ ఏపీఎం సమత పేర్కొన్నారు. సెర్ప్ కార్యాయంలో మల్యాల, పెగడపల్లి మండలాల వీవోఏలు, గ్రామసంఘాల కార్యవర్గ సభ్యులకు వివిధ రకాల రుణాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించి మాట్లాడారు. రుణాల వినియోగం, స్వయం ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. స్త్రీనిధి రుణాలు, డిపాజిట్లు, వాటిలో రకాలు, సాధారణ రుణాలు, మైక్రో రుణాలు తదితర వాటిపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు రాజు, సాహితి, సాహిత్య, అనూషా, రమాదేవి, సీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, రవికుమార్, తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి కి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7-00 గం.ల నుండి రా. 8-00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ధర్మపురి
బి.ప్రశాంత్, A.C.O. (Jgl) - 9010203715
ఎస్.గణేశ్, SR (Jgl-1) - 9618467732
సిహెచ్.శ్రీనివాస్ SR (Jgl-2) - 9494357875
సిహెచ్.తిరుపతి, SR (Pdpl) - 9010223815
టోల్‌ఫ్రీ నం. 1800 270 1083

రాజ్యాధికారం దిశగా బీసీలు ఎదగాలి

గొల్లపల్లి: బీసీలు రాజ్యాధికారం దిశగా పోరాటం చేయాలనీ,రాజ్యాధికారంతో బీసీల సమస్యలు పరిష్కారమౌతాయని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ అన్నారు. శనివారం గొల్లపల్లి మండలంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నూతన మండల కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు. బీసీ విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడిగా గాలి సంతోశ్, ఉపాధ్యక్షుడిగా మూహసీన్, ప్రధాన కార్యదర్శిగా దూడ నరేశ్, కార్యదర్శులుగా సతాల మహేశ్, కొండ రామ్‌చరణ్, సలహాదారుడిగా సందవేని అనిల్, కార్యవర్గ సభ్యులుగా పాలగని ఉమేశ్, ఇందురీతి నిరంజన్‌చారి, మారుపాక లింగబాబు, అంకం సతీశ్ ఎన్నికయ్యారు. నూతన ఎన్నికైన వారు మాట్లాడుతూ.. బీసీల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తామన్నారు.

Zone Guide

ఎంఈవోగా లక్ష్మీనారాయణ



బుగ్గారం: బుగ్గారం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎం. లక్ష్మీనారాయణకు పూర్తిస్థాయి ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్వర్యులు జారీచేశారు. ఇప్పటి వరకు ధర్మపురికి, బుగ్గారానికి ఒకరే ఎంఈవో ఉన్నారు. దీంతో పది ఫలితాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ఉన్నత స్థాయి అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణను తోటి ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు పత్తిపాక తిరుపతి, ముత్తినేని సత్యనారాయణ, సీఆర్‌పీలు పురుషోత్తం, తిరుపతి పాల్గొన్నారు.

చాకలి పోరు గర్జనను విజయవతం చేయాలి

పెగడపల్లి: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 7 ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించే చాకలి పోరుగర్జన సదస్సును విజయవంతం చేయాలని రజక సంఘం ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ కోరారు. చాకలి ఎస్సీ సాధనసమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సునకు నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుంచి రజకులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

ఇంటర్వ్యూ

నాగలక్ష్మీ
అంశం : పారిశుధ్యం
సర్పంచ్, నంచర్ల



పెగడపల్లి: **ప్రశ్న:** గ్రామంలో స్వచ్ఛభారత్‌లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు?

జవాబు: గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారు?

జవాబు:గ్రామంలో ఇప్పటి వరకు కొత్తగా 171 మంజూరుకాగా, 160 నిర్మించాం. ఇంకా పది నిర్మించాల్సి ఉంది. ఇవి పూర్తయితే వందశాతం పూర్తయినట్లే.

ప్రశ్న: బహిరంగా మలవిసర్జన చేస్తే చర్యలు తీసుకుంటున్నారా?

జవాబు: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించాలని సూచిస్తున్నాం. బహిరంగా మలవిసర్జన చేస్తే రూ. 500 జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నాం. ఉదయం విజిల్ వేస్తూ నివారిస్తున్నాం.

ప్రశ్న: గ్రామంలో ఎన్ని కుటుంబాలున్నాయి? అందరికి నల్లానీటి కనెక్షన్లు ఉన్నాయా?

జవాబు: గ్రామంలో 876 కుటుంబాలున్నాయి. 85శాతం కుటుంబాలకు నల్లానీటి కనెక్షన్లున్నాయి.

ప్రశ్న: పన్ను వసూలు ఎలా ఉంది?

జవాబు: గ్రామంలో నల్లానీటి కనెక్షన్ పన్ను 60శాతం వసూలైంది. ఇంటిపన్ను వసూలుకు వచ్చే సరికి వంద శాతం చేశాం.

ప్రశ్న: అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఉందా?

జవాబు: గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రజలు, పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అభివృద్ధిపరంగా ప్రజలు, అధికారులు సహకరిస్తున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews



హలో సాక్షి..
కోరుట్ల : 9440061630,
కోరుట్ల టౌన్ : 9948187248,
కోరుట్ల రూరల్ : 9441441764
మెట్‌పల్లి : 9848499500,
ఇబ్రహీంపట్నం : 9553955661,
మల్లాపూర్ : 9949874862
కథలాపూర్ : 9346651478



కోరుట్లటౌన్: పట్టణంలోని బిలాల్‌పుర ప్రధాన రహదారి వెంట మురికి కాలువ టీ ఆకారంలో ఉంది. దీనికి ఎదురుగా మురికి కాలువ నీటి కలుపడం కోసం పైప్ వేయడంతో అడ్డుగా మారి రహదారిపైకి మురికినీరు వచ్చి దుర్వాసన వస్తోంది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. – రాచకొండ పెద్ద దేవయ్య, కోరుట్ల

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

షాపింగ్ కాంప్లెక్సుల జాడేది?

• కార్యరూపం దాల్చని ప్రతిపాదనలు • ఆదాయమున్నా.. పట్టింపేది? • వృథాగా మున్సిపాల్టీ స్థలాలు

కోరుట్ల: 'అన్ని ఉన్నా.. అల్లుని నోట్లే శని ఉంది' అన్న చందంగా మారింది కోరుట్ల మున్సిపాల్టీ పాలకవర్గం పనితీరు. బల్దియాకు ఆదాయమొచ్చే షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని పాలకవర్గం పట్టించుకోవడం లేదు. పాలక వర్గం, అధికారుల నిర్లక్ష్యంతో విలువైన ప్రభుత్వ స్థలాలు వృథాగా ఉంటున్నాయి. జాతీయ రహదారి వెంట కీలకమైన వాణిజ్య ప్రాంతంలో ఉన్న పాత మున్సిపల్ మీసేవ కార్యాలయం ముందు జాతీయ రహదారి వెంట షాపింగ్ కాంప్లెక్సులను నిర్మించే ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. కోరుట్ల మున్సిపాల్టీకి లక్షలాది రూపాయల ఆదాయం సమకూర్చే ఈ స్థలాలు ప్రస్తుతం వృథాగా ఉంటున్నాయి. మున్సిపల్ కార్యాలయాన్ని అక్కడి నుంచి తరలించి సుమారు ఏడేళ్లు గడుస్తున్నా షాపింగ్ కాంప్లెక్స్ ఊసే లేదు. మీసేవ కార్యాలయం జాతీయ రహదారి వెంట ఉన్న విలువైన స్థలాన్ని వృథాగా వదిలేశారు.



కోరుట్ల పాత మున్సిపల్ కార్యాలయం

కీలక వాణిజ్య కేంద్రాలు

కోరుట్ల జాతీయ రహదారిపై నడిబొడ్డున ఉన్న పాత మున్సిపల్ కార్యాలయం ప్రస్తుతం కీలక వాణిజ్య, వ్యాపార కేంద్రంగా ఉంది. పాత బస్టాండ్, కార్గిల్ చౌరస్తాలు ఉన్న ఈ ప్రాంతం ప్రతీ రోజు రద్దీతో కూడుకుని ఉంటుంది. ఇక్కడ షాపుల అద్దె ఎంత తక్కువ అనుకున్నా రూ.12–15 వేల వరకు పలుకుతుంది. అదే విధంగా గోదాం వద్ద మీ సేవ కేంద్రం ముందు బాగంలోనే దాదాపు పది షాపులు వచ్చే అవకాశం ఉంది. ఇక్కడా అద్దె రూ. 10వేలకు తక్కువ ఉండదు. ఈ రెండు ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించి ఉంటే మున్సిపాల్టీకి నెలకు రూ.5 లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రతిపాదనల్లోనే నిర్మాణాలు

పాత మున్సిపల్ ముందు భాగంలో జాతీయ రహదారి వెంట సుమారు ఎనిమిది షాపుల నిర్మాణంతో పాటు పై భాగంలోనూ షాపింగ్‌కు అనువైన వాణిజ్య భవన సముదాయాన్ని నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది. దీంతో పాటు గోదాం, మీసేవ ముందు పది షాపులు పైన షాపింగ్ కాంప్లెక్సు సముదాయాలు నిర్మించవచ్చు. ఈ రెండు ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణంపై ఇప్పటి వరకు మున్సిపల్ పాలకవర్గాలు నామమాత్రంగా స్పందిస్తున్నాయి. నిధుల లేమి షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణంలో జాప్యానికి కారణమవుతోంది. మున్సిపల్ కీలక ఆదాయ వనరులుగా నిలిచే అవకాశమున్న ఈ రెండు చోట్ల షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించాలి



పాత మున్సిపల్ వద్ద జాతీయ రహదారి వెంట షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేయాలి. ఈ స్థలాన్ని వృథాగా వదిలేయకుండ నిధులు కేటాయించి షాపులు కడితే దానికి తగినట్లుగా ఆదాయం వస్తుంది. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు తగు నిర్ణయం తీసుకోవాలి. – పరుశురాం, కోరుట్ల

నిధులు కేటాయించాలి



పాత మున్సిపల్‌తో పాటు మీ సేవ కేంద్రం ముందు బాగంలో షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. మున్సిపల్ నిధులు అందుబాటులో లేకుంటే ఇతరత్రా వనరులు వినియోగించుకోవాలి. ఈ రెండు ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణంతో మున్సిపాల్టీకి ఆదాయం వస్తుంది. – ఆడెపు శేఖర్, కోరుట్ల

న్యూస్ బాక్స్

మోటార్ వాహన చట్టం బిల్లును అడ్డుకోవాలి

కోరుట్లటౌన్: మోటార్ వాహన చట్టం బిల్లు రాకుండా అడ్డుకుని ఆర్టీసీ సంస్థను కార్మికులు, ఉద్యోగులు కాపాడుకోవాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రతినిధి రాస భూమయ్య అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ వాహన చట్టాన్ని అమలు చేయుటకు బిల్లు తయారు చేసిందన్నారు. బిల్లు ఆమోదం పొందితే ఆర్టీసీకి తీవ్ర నష్టం కలుగుతుందని బిల్లు ఆమోదం పొందకుండా పోరాటం చేయాలన్నారు. ఆర్టీసీలో ఉన్న అన్ని యూనియన్లు ఒక్కటై వాహన మోటార్ చట్టం బిల్లును అడ్డుకోవడానికి ఐక్యంగా ఉద్యమించాలని భూమయ్య కోరారు.

ఫసల్ బీమా యోజన గడువు పొడగించాలి

మెట్‌పల్లి: ఫసల్ బీమా యోజన గడువును కేంద్ర ప్రభుత్వం పొడగించాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ అల్లూరి మహేందర్‌రెడ్డి శనివారం కోరారు. డిసెంబర్ 31తో దీని గడువు ముగిసిందని, కానీ చాలా మంది రైతులు సమాచారం లేక దరఖాస్తు చేసుకోలేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గడువును మరో నెల రోజుల పాటు పొడగించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులపై బ్యాగుల భారం తగ్గించాలి

కథలాపూర్: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై పుస్తకాల బ్యాగుల భారం తగ్గించాలని కథలాపూర్ ఎంఈవో ఆనందరావు పేర్కొన్నారు. శనివారం కథలాపూర్ మండల ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాలను తప్పకుండా పాటించాలని, లేకపోతే చర్యలుంటాయన్నారు. ఈనెల 8, 9 తేదిల్లో రాష్ట్ర విద్యాశాఖ బృందం జిల్లాలో పర్యటిస్తుందని, పాఠశాలల్లో రికార్డులు సరిచేయాలన్నారు.

పద్మశాలీలకు రాజ్యసభ సీటు కేటాయించాలి

కోరుట్లటౌన్: రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న పద్మశాలీలకు రాజ్యసభ కేటాయించాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అందె మారుతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో 10 అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లే అవుట్ లేని ప్లాట్లు కొనొద్దు

కోరుట్లరూరల్: అనుమతి లేకుండా అక్రమ లేఅవుట్‌లు కలిగిన ప్లాట్లను కొనవద్దని, నిబంధనల ప్రకారం లే అవుట్‌లు కలిగిన ప్లాట్లు కొనుగోలు చేయాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని ఎఖీన్‌పూర్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లు లేని ప్లాట్లను శనివారం ఎంపీడీవో పరిశీలించారు. అనుమతి లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కడ ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించారు. అక్రమ ప్లాట్ల వద్ద హెచ్చరిక బోర్డులను పెట్టమని పంచాయతి కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ రాజేందర్, సిబ్బంది ఉన్నారు.



హద్దురాళ్లు తొలగిస్తున్న ఎంపీడీవో

కళ్లకు గంతలతో నిరసన

మెట్‌పల్లి: తమ గ్రామాన్ని మున్సిపల్‌లో విలీనం చేయొవద్దని, అర్హులైన వారికి డబుల్ ఇళ్లు, మూడెకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వెంకట్రావ్‌పేటలో గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 37వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. హైమ, వెంకటమ్మ, భూదేవి, సంగీత, లలిత, మాధవి, రజిత, గంగు, రాజనర్సు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం

కథలాపూర్: మండల వ్యవసాయ అధికారులతో కరీంనగర్ జెడ్పీ క్యాంప్ ఆఫీస్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ శనివారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న పనులపై చర్చించారు. రైతులకు అందిస్తున్న సేవలను, పంటల పరిస్థితి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఏవో అమీనాబీ, ఏఈవోలు అక్షయ్‌కుమార్, రవళి, సాహితి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్


సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మెట్‌పల్లి: మండలంలోని వెంకట్రావ్‌పేటలో జాతీయ రహదారి పక్కన మిషన్ భగీరథకు సంబంధించిన పైపులైన్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. వాహనాలతో ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. అధికారులు ఎటువంటి సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రి పూట ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. ఆ ప్రదేశంలో వెంటనే సూచిక బోర్డులను పెట్టాలి. – ఆకుల ప్రవీణ్, మెట్‌పల్లి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9951602934
9010602832

(Dwaraka) https://t.me/telugudailynews



(Dwaraka) https://t.me/telugudailynews

వెండితెర



తెలుగు

ఒక్కక్షణం: సాయికృష్ణ(మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;

2 కంట్రీస్ : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;

ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఊపందుకున్న వరినాట్లు

ఇబ్రహీంపట్నం: శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువలకు ఈ నెల 25 నుండి వారబంది పద్ధతిలో నీటిని విడుదల చేయడంతో మండలంలోని గ్రామాలలో యాసంగి వరినాట్లు ఊపందుకున్నాయి. రైతులు తమ పొలాలను ట్రాక్టర్లతో దున్ని వరినాట్లను వేస్తున్నారు. యాసంగిలో మండలంలోని పలు గ్రామాలలో వందలాది ఎకరాలలో పొలాలలో నాట్లు వేస్తూ పనుల్లో నిమగ్నమయ్యారు.



బాధితుడికి ఆర్థికసాయం

మల్లాపూర్:రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మార్కెట్‌యార్డు వాచ్‌మెన్ కమ్మల సురేశ్‌ను పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ శనివారం పరామర్శించి, రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేశ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటం దురదృష్టకరమని, త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు సిరిపురం రవీందర్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, పద్మశాలి సంఘం సభ్యులు అయ్యోరి దశరథం, మోర సతీష్,భూమేశ్వర్, చిప్ప శంకర్, కోక్కుల లక్ష్మన్, సాంబారి శంకర్, చిప్ప రవీందర్, అడ్డగట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న రుద్ర శ్రీనివాస్

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేట గ్రామానికి చెందిన రైతు ఎలాల రాజేశ్వర్‌రెడ్డి గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు ఇబ్రహీంపట్నం సింగిల్‌విండో లో పంట రుణం తీసుకున్నందున ఇన్సూరెన్స్ ద్వారా రూ.1 లక్ష రావడంతో ఆయన తండ్రి రాజేశ్వర్‌కు శనివారం సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ అల్లూరి రఘుపతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రమేశ్, వైస్ చైర్మన్ బద్దం గోపి, కార్యదర్శి సతీశ్‌కుమార్, డైరెక్టర్‌లు దశరథ్‌రెడ్డి, గంగాధర్, సిబ్బంది రామ్‌ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

సమాచారం

నేడు తాండ్ర్యాలలో మల్లిఖార్జునస్వామి జాతర

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలో ఆదివారం మల్లిఖార్జునస్వామి జాతర నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జాతర ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పిస్తామన్నారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకోవాలని జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు.

నేడు గజ్వేల్‌లో సీసీఎస్ ఉద్యోగుల ధర్మదీక్ష

కథలాపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో సీపీఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే అయుత ధర్మదీక్షకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని కథలాపూర్ మండల సీపీఎస్ ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, సాయిరెడ్డి కోరారు. మండలంలోని సీపీఎస్ ఉద్యోగులను కలిసి ఆయుత ధర్మదీక్షకు తరలివెళ్లే కార్యక్రమంపై చర్చించారు.

విద్యుత్ బిల్లుల వసూలు

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్, రత్నాపూర్, ముత్యంపేట, మల్లాపూర్, రేగుంట, గుండంపల్లి, కొత్తదాంరాజుపల్లి గ్రామాలలో నేడు విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ మనోహర్ తెలిపారు.

పాఠశాలల్లో ‘వెజ్‌బిర్యాని’

కథలాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి శనివారం మధ్యాహ్నభోజనం వెజ్‌బిర్యాని అందిస్తామని ఎంపీడీవో గీత, ఎంఈవో ఆనందరావు అన్నారు. శనివారం కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, కథలాపూర్ జెడ్పీ హైస్కూళ్లలో మధ్యాహ్న భోజనం వేళ వెజ్ బిర్యాని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా గంభీర్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు భోజనం చేసేందుకు వీలుగా డైనింగ్ హాల్‌ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్లు అంజయ్యగౌడ్, యాటకర్ల రవి, హెచ్‌ఎంలు భూమయ్య, శ్రీనివాస్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వెజ్ బిర్యాని తింటున్న విద్యార్థులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మల్లాపూర్: మండలంలోని ముత్యంపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం రాష్ట్రీయ బాల స్వస్తీయా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మెడికల్ అధికారి డాక్టర్ ఎంఎ.హకీం, ఫార్మసిస్టు శాంతరాణి ఆరేళ్ల లోపు చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడె రాజు, వైస్ ఎంపీపీ సుద్దాల నడ్పిగంగారాం, ఉపసర్పంచ్ గౌరు నర్సు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బ్రిలియంట్ స్కూల్‌లో ఫ్రూట్స్‌డే

కోరుట్లటౌన్: పట్టణంలోని బ్రిలియంట్‌స్కూల్‌లో శనివారం ఫ్రూట్స్‌డే నిర్వహించారు. విద్యార్థులు రకరకాల ఫ్రూట్స్ పాఠశాలకు తీసుకవచ్చారు. తరగతి గదిలో ఫ్రూట్స్ ప్రదర్శన నిర్వహించి, అవగాహన కల్పించారు. ఆరోగ్యంతో ఉండాలంటే ఫ్రూట్స్ ప్రతిరోజు తినాలని, సీజనల్ ఫ్రూట్స్ తప్పనిసరి తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పడాల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లకు నిధులు మంజూరు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాలలోని మల్లన్న గుట్టపై హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ రూ. 1.50 లక్షలు మంజూరు చేసినట్లు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు శనివారం తెలిపారు. ఈ మేరకు శనివారం హైమాస్ట్ లైట్ పనులు చేపట్టారు. నిధులు మంజూరు చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమకు సర్పంచ్ నాగమల్లేశ్, ఎంపీటీసీ విజయలక్ష్మి, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలను తరలించొద్దు

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తరలించవద్దని కోరుతూ ఎన్‌ఎస్‌యూఐ నాయకులు శనివారం సబ్ కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సొంత భవనంలో నడుస్తున్న కళాశాలను కొందరు తమ స్వార్థం కోసం వెల్లుల్ల రోడ్‌కు తరలించాలనే ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. అక్కడకు తరలిస్తే విద్యార్థులు దూరభారంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని తరలించకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ ప్రణయ్, విజయ్, షకీల్ పాల్గొన్నారు.

కార్యాలయానికి భవనం నిర్మించాలి

మల్లాపూర్: మండల కేంద్రంలో వ్యవసాయ కార్యలయానికి స్వంత భవనం నిర్మించాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ క్యాతం మల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో వ్యవసాయంపైనే 90శాతం మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. కార్యాలయం నిర్మిస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కోరారు.

పశువులను రోడ్లపై వదిలితే చర్యలు

మెట్‌పల్లి: పశువులను రోడ్లపై వదిలితే సంబంధిత యాజమానులపై చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో శనివారం మున్సిపల్ కమిషనర్ అయాజ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై పశువులు సంచరించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. కొన్ని సమయాల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పశువులు సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆలూరు సదస్సుకు తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు



సదస్సుకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: నిజామాబాద్ జిల్లా ఆలూరులో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పసుపు, ఎర్ర జొన్న పంటలకు మద్దతు ధరలపై చర్చించడానికి ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఆ పార్టీ నేతలతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. హాజరైన వారిలో మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లు, నాయకులు జెఎన్ వెంకట్, అశోక్, లింగారెడ్డి, విజయ్, నసీర్, రాకేశ్, రాజేందర్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్లటౌన్: టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకంట్ల విద్యాసాగర్‌రావు ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి , వైస్ చైర్మన్ అన్నం అనీల్, డా.అనూప్‌రావు, టీఎస్‌యూటీఎఫ్ ప్రతినిధులు భూమేశ్వర్, సత్యమూర్తి,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

హరీశ్‌రావును కలిసిన ‘జువ్వాడి’

కోరుట్లటౌన్: భారీ నీటిపారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావును ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృష్ణారావు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకపోయినట్లు కృష్ణారావు పేర్కొన్నారు.



రైతుల శ్రమదానం

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని పినుగుల గుట్ట మూలమలుపు వద్ద గంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలువురు మురికి కాలువను శుభ్రం చేశారు. చెత్తాచెదారంతో గత కొన్ని రోజులుగా నిండిపోయి రోడ్డు పైనే నీళ్లు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో స్థానిక రైతులు కాలువను శుభ్రం చేసి నీళ్లు వెళ్లేలా చేశారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి కి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు ఉ. 7-00 గం.ల నుండి రా. 8-00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కోరుట్ల
బి.ప్రశాంత్, ACO (JGL) - 9010203715
ఎస్. కనకరాజు, SR (KRTL) - 8008243284
ఎస్. సురేష్, SR (METPL) - 9989899808
టోల్‌ఫ్రీ నం. 1800 270 1083

(Dwaraka) https://t.me/telugudailynews



ఆపద్బాంధవులు

రాయికల్(జగిత్యాల): బతుకుదెరువు కోసం గల్ఫ్‌బాట పడుతున్న గ్రామీణులు ఏజెంట్ల చేతిలో మోసపోయి దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్న తెలుగువారికి బాసటగా నిలుస్తున్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎన్ఆర్ఐలు. బాధితులకు ఆశ్రయమిచ్చి ఆదుకుంటున్నారు. వివిధ కారణాలతో అక్కడ చనిపోయిన కార్మికుల మృతదేహాలను సొంత ఖర్చులతో స్వగ్రామానికి పంపిస్తూ ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు. జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన సుమారు 2 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలైన దుబాయ్, మస్కట్, ఖతార్, కువైట్ బెహ్రయిన్‌తోపాటు లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర దేశాల్లో ఉపాధి పొందుతున్నారు. వివిధ కారణాలతో ఇబ్బందులుపడుతున్న కార్మికులకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐల సేవల గురించి వారి మాటల్లో..

ఆస్ట్రేలియాలో తెలంగాణవాదం



ఆస్ట్రేలియాలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధి పొందుతున్న కార్మికులంతా కలిసి ఒక టీంగా ఏర్పడ్డాం. ఆస్ట్రేలియాలో ఉన్న ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమంతా కలిసి ఆదుకుంటున్నాం. ఐటీ రంగ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత చొరవతో రాష్ట్రాభివద్ధికి తోడ్పడుతున్నాం.

– కాసర్ల నాగేందర్‌రెడ్డి, ఆస్ట్రేలియా, టీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు

కార్మికులకు భరోసా..



మాది సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్. ఉపాధి నిమిత్తం 2008 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్‌లోని గల్ఫ్ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ 60 మంది సభ్యులతో మొదటగా స్థాపించి కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎంబసీ అధికారులతో మాట్లాడి ఆదుకుంటున్నాం. తెలంగాణ ఆచార సంప్రదాయాలను కాపాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్నాం.

– జువ్వాడి శ్రీనివాసరావు, దుబాయ్

సంప్రదాయాలను కాపాడుతున్నాం..



తెలంగాణ మహిళల పండగైన బతుకమ్మను ఏటా దుబాయ్‌లోని గల్ఫ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో ఈ కార్యక్రమానికి కల్వకుంట్ల కవిత, జెడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, సాంస్కతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్‌వచ్చి బతుకమ్మ పండుగలో పాలుపంచుకున్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలను ఇక్కడ కాపాడుతున్నాం.

– ఎలిశెట్టి శ్రీదేవి, దుబాయ్

స్వగ్రామాలకు మృతదేహాలు..



యూఏఈలోని వివిధ స్టేట్స్‌లో ఉన్న కార్మికులకు గల్ఫ్ తెలంగాణ కల్చరల్ వెల్ఫేర్ సభ్యులంఅండగా ఉన్నాం. వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు కష్టం వచ్చినా, ఎవరైనా చనిపోయినా వారి మృతదేహాలను ఎంబసీ అధికారులతో మాట్లాడి స్వగ్రామాలకు పంపిస్తున్నాం.

– శ్యాముల్, గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి

లేబర్ క్యాంపుల్లో వైద్య సేవలు



నేను 1994 నుంచి దుబాయ్‌లో ఉంటున్నా. దుబాయ్, ఖతార్, ఒమన్ దేశాల్లో కంపెనీ స్థాపించి సుమారు 200 మంది తెలంగాణవాసులకు ఉపాధి కల్పిస్తున్నా. యూఏఈలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న లేబర్ క్యాంపుల్లో ఆరునెలలకోసారి మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నాం.

– ఎలిశెట్టి శ్రీనివాస్‌శర్మ, దుబాయ్ గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధి, మంథని

రైతులను దత్తత తీసుకున్నాం



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మర్‌పల్లి గ్రామంలోని సుమారు 20 మంది రైతులకు మా రైతు బాంధవ సంస్థ ద్వారా దత్తత తీసుకుని వారికి వడ్డీలేని రుణాలు అందజేయడంతోపాటు రైతులను ప్రోత్సహిస్తున్నాం.

– బోడ జయరెడ్డి, దుబాయ్

అమెరికాలోని తెలంగాణవారికి అండగా..



ఉపాధి కోసం వచ్చి అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న కార్మికులందరినీ ఒకతాటిపైకి తీసుకురావడం కోసం ఎన్ఆర్ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరంను 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశాం. అప్పటి నుంచి అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ తెలంగాణ వారికి అండగా ఉంటూ సంక్షేమాలను చూసుకుంటున్నాం.

– కాల్వల విశ్వేశ్వర్‌రెడ్డి, అమెరికా ఎన్ఆర్ఐ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు

ఊరికి ఉపకారం..



సింగపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో రాంరెడ్డి

ముస్తాబాద్(సిరిసిల్ల): జన్మనిచ్చిన ఊరుకు ఉపకారం చేయడం ఆయన నైజం. ఆపదలో ఉన్నారంటే ఖండంతరాల్లో ఉన్నా ఆపన్న హస్తం అందించే గొప్ప మానవత వాది. ముస్తాబాద్‌కు చెందిన యెల్ల రాంరెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా సింగపూర్‌లో స్థిరపడ్డారు. సామాజిక సేవతో ఊరికి సాయం చేస్తున్నారు.

- ముస్తాబాద్‌లో వివేకానంద విగ్రహాన్ని, ముచ్చర్లలో సరస్వతీదేవి విగ్రహాన్ని నిర్మించారు.
- 400 మంది చదువుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్‌ట్యాంక్ నిర్మించి దాహార్తి తీర్చారు.
- సింగపూర్, దుబాయ్, మస్కట్ దేశాల్లో ఏజెంట్ల చేతిలో మోసపోయిన ఎంతో మందికి ఆశ్రయం కల్పించి స్వదేశం చేరేలా అండగా నిలిచారు. ప్రవాస భారతీయుల కష్టాలపై స్పందించే రాంరెడ్డి సేవలను గుర్తించి ఆయనను రెండేళ్ల క్రితం ప్రవాసిమిత్ర అవార్డు వరించింది.
- తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను చాటే బతుకమ్మ పండుగను నాలుగేళ్లుగా సింగపూర్‌లో నిర్వహిస్తున్నారు.
- తల్లిదండ్రులను కోల్పోయిన నేరెళ్ల, జిల్లెల్ల, ముస్తాబాద్, రాచర్ల బోప్పాపూర్‌లోని అనాథలకు ఆర్థికంగా అండగా నిలిచారు.
- తాను చదువుకున్న ముస్తాబాద్ పాఠశాలకు చేయూత నిచ్చారు.

సొంత ఊరి సేవలో...



సైదాపూర్(హుజూరాబాద్): హుజూరాబాద్ మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఆకుల ఓదెలు కుమారుడు శ్యాంబాబు హైదరాబాద్‌లో ఎంబీఏ పూర్తి చేశాడు. డెన్మార్క్‌లో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అక్షరాస్యత, చదువు ఉంటే ఏరంగంలోనైనా అభివృద్ధి చెందొచ్చని విశ్వసించాడు. ఉద్యోగాల కోసం డెన్మార్క్ వెళ్లిన తెలుగువారికి ఉద్యోగాలు ఇప్పించడంతో సహాయం చేస్తున్నాడు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు డెన్మార్క్‌లో ఉన్న తెలుగు వాళ్లను ఏకం చేశాడు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రభుత్వ పథకాలైన హరితహారం, బతుకమ్మ పండుగలను డెన్మార్క్‌లో తెలుగు వారితో కలిసి నిర్వహిస్తున్నారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ అధ్యక్షుడయ్యాడు. సొంత మండలంపై మమకారంతో ఇటీవల మండలంలోని ఆకునూర్ కస్తూరిబాగాంధీ పాఠశాల విద్యార్థులు మనబడి ప్రోగ్రాం చూడడానికి ఎల్ఈడీ టీవీ డొనేట్ చేశాడు. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలతోపాటు మరిన్ని పాఠశాలలకు వచ్చే మే నెలలో ఎల్ఈడీ టీవీలు అందిస్తానని ప్రకటించాడు.

విద్యకు దూరం కావొద్దని..

జ్యోతినగర్: పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదని బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ ఉద్యోగి రాపోలు వామన్‌రావు 2010లో కేవీ ఎఫ్‌సీఐ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్నారు. క్యాషియర్‌గా ఉద్యోగం చేసిన వామన్‌రావు 2009లో రిటైర్ అయ్యారు. అనంతరం ఎఫ్‌సీఐ టౌన్‌షిప్ కేంద్రీయ విద్యాలయంలో 1992లో 12వ తరగతి విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్న వారిని సమీకరించారు. ట్రస్టులో ఉన్న 50 మంది వృత్తిరీత్యా వివిధ దేశాలలో ఉన్నారు. వీరందరూ ప్రతినెలా తమ సంపాదనలో కొంత ట్రస్టుద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలకు వెచ్చించేలా ఒప్పించాడు. అందరి అంగీకారంతో కేవీ ఎఫ్‌సీఐ చారిటబుల్ ట్రస్టు పురుడు పోసుకుంది. ట్రస్టు ద్వారా ఏటా రూ.లక్ష వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్, స్కూల్ బ్యాగులు అందిస్తున్నారు. గాంధీపార్కు పాఠశాలలో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు.



విద్యార్థులకు నోట్‌బుక్కులు అందిస్తున్న వామన్‌రావు

దివ్యాంగుల సేవలో ఎన్ఆర్ఐలు


గోదావరిఖని: దివ్యాంగుల సేవలో ప్రవాస భారతీయులు తరిస్తున్నారు. గోదావరిఖనిలోని మనోచైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో సేద తీరుతున్న దివ్యాంగులను ఆదుకునేందుకు పలువురు ఎన్ఆర్ఐలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ డైరెక్టర్‌గా వ్యవహరించిన గోపాల్‌రావు కుమారుడు టెల్లా విజయ్ న్యూయార్కులో సాఫ్ట్‌వేర్ కంపెనీని నిర్వహిస్తున్నారు. ఆయన 2001లోనే మనోచైతన్య కేంద్రానికి రూ.9.60 లక్షలతో బస్ కొనివ్వగా, అప్పటి సీఎండీ ఏపీవీఎస్.శర్మ ప్రారంభించారు. అమెరికాలోని చార్లెట్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ కంపెనీకి మేనేజర్‌గా వ్యవహరిస్తున్న డి.పవన్‌కుమార్–వినీత దంపతులు ఈ కేంద్రానికి 2007 నుంచి ఏటా రూ.500 డాలర్లు పంపిస్తున్నారు. పెద్దపల్లి ప్రాంతానికి చెందిన కల్వల విశ్వేశ్వరరెడ్డి వాషింగ్టన్‌డీసీలో ఉంటూ తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టీడీఎఫ్)కు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అమెరికాలో మనోచైతన్య కేంద్రానికి విరాళాలు ఇచ్చేవారి నుంచి ఎలాంటి పన్నులు విధించకుండా నేరుగా ఆ సొమ్మును ఇక్కడికి పంపిస్తున్నారు. గోదావరిఖనిలో చర్మవ్యాధి డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసి ప్రస్తుతం అమెరికాలోని హరిజోన రాష్ట్రంలో ఉంటున్న డాక్టర్ లక్ష్మి విలసిత మనోచైతన్య కేంద్రంలోని ఓ మానసిక వికలాంగురాలి కోసం నాలుగేళ్లుగా ఏటా రూ.3 వేలు వెచ్చిస్తున్నారు. గోదావరిఖనికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఆగమరావు సోదరుడి కుమారుడు డాక్టర్ వినోద్ మిర్యాల మనోచైతన్య కేంద్రానికి ఏటా వెయ్యి డాలర్లు అందిస్తున్నారు. డాక్టర్ వనజారాపోల్ బంధువులు, జాక్సన్ విల్లేలో నివాసముండే డాక్టర్ రాజు సంగం, డాక్టర్ సౌజన్య దంపతులు 2010 నుంచి ఏటా వెయ్యి డాలర్లు ఇవ్వడమే కాకుండా 2011లో వింగర్ వాహనాన్ని బహూకరించారు. అమెరికాలోని ర్యాలీలో నివాసముండే బయ్యపు ప్రవీణ్‌రెడ్డి ఈ కేంద్రానికి 500 డాలర్లు అందజేశారు. ఇలా అమెరికాలోని ప్రవాస భారతీయులు గోదావరిఖని మనోచైతన్య కేంద్రంలోని మానసిక వికలాంగులకు అండగా నిలుస్తున్నారు.



వింగర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ రాజు

చదువు నేర్పిన బడికి..

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల పట్టణానికి చెందిన డాక్టర్ కుసుమ విఠల్ వైద్య విద్య అభ్యసించి 40 ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టుగా స్థిరపడ్డారు. పండుగలు పబ్బాల సమయంలో అరుదుగానే పట్టణానికి వచ్చే విఠల్ 2014లో తను చదువుకున్న పాఠశాలను సందర్శించారు. వర్షం నీటి బిందువులు పడుతున్న తరగతిలో చదువుకుంటున్న పిల్లలను చూసి చలించిపోయారు. తన ఉన్నతికి ఊపిరినిచ్చిన పాఠశాల పురోభివృద్ధికి ఏదైనా చేయాలని సంకల్పించారు. వెంటనే రూ.10 లక్షలు పాఠశాల అభివృద్ధికి విరాళం ఇస్తున్నట్లు సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. నిధులు అప్పగించిన వెంటనే ప్రభుత్వ విద్యాశాఖ సదరు పాఠశాలకు విఠల్ తండ్రి స్వర్గీయ కుసుమ రామయ్య పేరు పెట్టేందుకు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటిదాకా జెడ్పీ హైస్కూల్‌గా ఉన్న పాఠశాల కాస్త కుసుమ రామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌గా పునరావిర్భవించింది. ఆ స్ఫూర్తితో తాను జన్మించిన సిరిసిల్ల రుణం తీర్చుకోవాలని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్లాడ్ టు గివ్ పేరుతో స్వచ్ఛంద సంస్థను రిజిస్టర్ చేయించారు. తానే చైర్మన్‌గా పలు సేవలందించాడు. కార్మిక క్షేత్రంలో చనిపోయిన వారి సమీప బంధువులు అంత్యక్రియలకు హాజరయ్యేలోపు మృతదేహాన్ని నిలువ ఉంచే ఫ్రీజర్‌ను రూ.70 వేలతో కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు. చితంగా వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. తాను చదువుకున్న తన పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రూ.50 వేల విలువైన ఫర్నిచర్ అందజేశారు. కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు భోజనానికి ప్లేట్లు, పాఠ్యపుస్తకాలు అందించారు.



జన్మభూమి సేవలో..

సిరిసిల్లరూరల్: తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాలాల ఇంద్రసేనారెడ్డి అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ తన ఊరిలో ఉండే ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆటస్థలం లేదని రూ.10 లక్షల విలువచేసే 20 గుంటల స్థలాన్ని పాఠశాలకు విరాళంగా ఇచ్చాడు. చుట్టూ ప్రహరీ కూడా సొంత ఖర్చులతో నిర్మించాడు. ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేయించాడు. నెలకు రూ.2,500 వేతనం ఇస్తూ అటెండర్‌ను నియమించాడు. ఏటా విద్యార్థులకు అవసరయ్యే స్టడీ మెటీరియల్ అందిస్తున్నాడు. పాఠశాలకు ఏ అవసరం వచ్చినా వెనుకాడకుండా ఆర్థికసాయం అందిస్తున్నాడు. ఇంద్రసేనారెడ్డి సాయంతోనే పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించగలిగామని, ఆటస్థలం చేకూరిందని హెచ్ఎం స్వప్న తెలిపారు. ఇప్పటి వరకు రూ.15 లక్షల ఆర్థికసాయం చేశారని పేర్కొన్నారు.



పాలేరు నుంచి ప్రవాసుడిగా..



రూ.2 లక్షలతో నిర్మించిన వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం

జగిత్యాల జోన్: మూడు ముద్దల అన్నం తినేందుకు మూడు రోజులు ఎదురుచూసేవాడు. తిండి గింజల కోసం ఏడేళ్ల వయస్సులోనే ఓరైతు వద్ద పాలేరుగా చేరాడు. అప్పు చేసి దుబాయ్ వెళ్లిన ఆయన నేడు పది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. ఆస్తులు, అంతస్తులు ఏవీ చివరకు వెంటరవని మంచిపనులే ఎల్లకాలం గుర్తుంటాయని నమ్ముతాడు. స్వయంగా తనకు తాను సమాధి నిర్మించుకుని, మృతిచెందిన తర్వాత ఆ సమాధిలో పూడ్చిపెట్టాలని కోరుతున్నాడు జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రవాస తెలంగాణవాసి నక్క ఇంద్రయ్య అలియాస్ జాన్.

పాలేరుగా ప్రస్థానం..

ఏడుగురు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లలో ఇంద్రయ్య మూడో వాడు. తల్లి కూలీ పనులకు వెళ్లి, తవ్వెడో, మానెడో వడ్లు తెస్తే, ఆ వడ్లను దంచుకుని తినేవారు. అందరికీ అన్నం దొరకక వారానికి రెండు రోజులే భోజనం చేసేవారు. పాఠశాలకు వెళ్లకుండా, దాదాపు 10 ఏళ్లు పాలేరుగా పనిచేశాడు. చినిగిన అంగీలు, మాసిన నెక్కర్లే దిక్కయ్యాయి. తర్వాత అక్కడ, ఇక్కడ అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. 35 ఏళ్లు కార్మికుడిగా పనిచేశాడు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ స్థాయికి ఎదిగి, వ్యాపారం చేయడం మొదలుపెట్టాడు. ఆర్థికంగా ఎదిగి, పది మందికి పని కల్పించేస్థాయికి చేరాడు.

సేవా కార్యక్రమాలు..

పుట్టిన ఊరు తల్లి లాంటిదని భావించే ఇంద్రయ్య గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. గ్రామానికి వెళ్లే రోడ్డు వద్ద రూ.3 లక్షలతో కమాన్ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలో రూ.లక్షతో స్టేజీ నిర్మాణం, కంప్యూటర్లు బహూకరించారు. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ప్రమాదవశాత్తు మృతిచెందగా, ఆయన కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం చేసాడు. చదువు రాక దుబాయ్‌లో తాను పడ్డ ఇబ్బందులు పుట్టిన ఊరిలో రాకూడదనే ఉద్దేశంతో గ్రామంలో ఇంగ్లిష్ మీడియం పాఠశాలను స్థాపించి, కొంతమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. జగిత్యాలలోని వాల్మీకి ఆవాసానికి రూ.80 వేల సహాయం, కరీంనగర్‌లోని అంధుల పాఠశాలకు రూ.లక్ష విరాళం, తూర్పు గోదావరి జిల్లాలోని చెక్‌నాట్‌పల్లిలో రూ.10 లక్షలతో వికలాంగులకు ఇళ్ల నిర్మాణం, గ్రామంలో రెండు లక్షలతో రాష్ట్రంలో అతి ఎతైన దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహ ఏర్పాటు, క్రైసవుల కోసం రూ.20 లక్షలతో చర్చి నిర్మాణం, ఓ సంస్థ ఇన్సూరెన్సు కోసం రూ.50 వేలు అందించారు. తను బతికి ఉండగానే సమాధి నిర్మించుకోవాలని, రెండు గుంటల భూమి స్థలంలో రూ.10 లక్షలతో విశాలమైన సమాధి నిర్మించుకుంటున్నాడు.



ఇంద్రయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ శరత్